# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | ఆదివారం, 14 - జనవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 191 | పేజీలు 07 | వెల : 6/-


## రాష్ట్రాభివృద్ధికి సహకరించండి

**రాష్ట్ర ప్రాజెక్టులకు అనుమతులివ్వండి**
**కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ వినతి**
**హైదరాబాద్ - విజయవాడ నూతన పారిశ్రామిక కారిడార్ ఏర్పాటును ఆమోదించండి**
**హైదరాబాద్ కారిడార్‌కు తుది అనుమతులు ఇవ్వండి**
**ఎన్ఐడీ, మెగా లెదర్ పార్కు, ఐఐహెచ్ టీటీ మంజూరు చేయండి**
**డిప్యూటీ సీఎం భట్టితో కలిసి ఢిల్లీలో భేటీ**



**న్యూఢిల్లీ:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శనివారం ఢిల్లీలో కేంద్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు ప్రాజెక్టులకు ఆమోదం తెలపాలని కోరారు. పలు పెండింగ్ అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లి రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. 'హైదరాబాద్ వయా మిర్యాలగూడ - విజయవాడ నూతన పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుకు ఆమోదం తెలపాలి. హైదరాబాద్-నాగ్‌పూర్ పారిశ్రామిక కారిడార్‌కు తుది అనుమతులు మంజూరు చేయాలి. కేంద్రం తుది అనుమతులు మంజూరు చేస్తే రాష్ట్రానికి రూ.2,300 కోట్లు విడుదలవుతాయి. హైదరాబాద్-వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో ప్రాధాన్య అంశంగా ఫార్మా సిటీని గత ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే దానిని ఉపసంహరించుకొని నూతన ప్రతిపాదనలు పంపేందుకు అనుమతించాలి. అలాగే యూపీఏ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌కు నేషనల్ డిజైన్ సెంటర్ (ఎన్ఐడీ) మంజూరు అయ్యింది. కానీ రాష్ట్ర విభజన తర్వాత దానిని విజయవాడకు తరలించారు. కాబట్టి తెలంగాణకు ఎన్ఐడీ మంజూరు చేయాలి. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం నెల్లూరు జిల్లాకు మెగా లెదర్ పార్కు మంజూరు చేసింది. రాష్ట్రంలోని కరీంనగర్, జనగాం జిల్లాల్లో కూడా లెదర్ పార్కు ఏర్పాటుకు అవసరమైన భూములున్నాయి. మెగా లెదర్ పార్కు మంజూరు చేస్తే వెంటనే భూమి కేటాయిస్తాం..'అని కేంద్రమంత్రికి రేవంత్ తెలిపారు.

### వరంగల్ టెక్స్‌టైల్ పార్కుకు గ్రీన్ ఫీల్డ్ హెూదా ఇవ్వండి

'కేంద్ర ప్రభుత్వం పీఎం మిత్ర పథకంలో భాగంగా వరంగల్‌లోని మెగా టెక్స్‌టైల్ పార్కుకు బ్రౌన్ ఫీల్డ్ హెూదా ఇచ్చింది. కానీ దానికి గ్రీన్‌ఫీల్డ్ హెూదా ఇవ్వాలి. అప్పుడు గ్రాంట్ల రూపంలో అదనంగా రూ.300 కోట్ల నిధులు వస్తాయి. ఇది అక్కడి పరిశ్రమలకు ఉపయోగకరంగా ఉంటుంది. టెక్నికల్ టెక్స్‌టైల్స్ (బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు, కన్వేయర్ బెల్టులు, ఎయిర్ బ్యాగ్‌లు తదితరాలు) టెస్టింగ్ సెంటర్ల ఏర్పాటుకు సుముఖంగా ఉన్నామని ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ విషయంలో తెలంగాణ ఇప్పటికే సంసిద్ధత వ్యక్తం చేసిన దృష్ట్యా రాష్ట్రానికి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ టెక్నికల్ టెక్స్‌టైల్స్/టెస్టింగ్ సెంటర్ మంజూరు చేయాలి..'అని కోరారు.

### జాతీయ చేనేత సాంకేతిక కేంద్రం మంజూరు చేయండి

'తెలంగాణకు జాతీయ చేనేత సాంకేతిక కేంద్రం (ఐఐహెచ్‌టీ) మంజూరు చేయండి. రాష్ట్రంలో ఏడు చేనేత క్లస్టర్లు ఉన్నాయి. ఐఐహెచ్‌టీ మంజూరు చేస్తే నేత కార్మికులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని ఆదాయాలు పెంచుకునేందుకు అవకాశం ఉంటుంది. అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాల నుంచి రాష్ట్రానికి రావల్సిన నిధులు విడుదల చేసి రాష్ట్ర అభివృద్ధికి సహకరించండి..'అని ముఖ్యమంత్రి కోరారు.

### సానుకూలంగా స్పందించిన గోయల్

రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తామని పీయూష్ గోయల్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. మెగా లెదర్ పార్కు మంచి ప్రతిపాదన అంటూ.. ఇందుకు సంబంధించిన అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలంటూ సమావేశంలో పాల్గొన్న కేంద్ర అధికారులకు సూచించారు. ఐఐహెచ్‌టీ ఎక్స్‌టెన్షన్ సెంటర్ ఏర్పాటుకు గోయల్ సానుకూలత వ్యక్తం చేశారు. సీఎం, డిప్యూటీ సీఎంలకు ఆయన అభినందనలు తెలిపారు. సమావేశంలో కేంద్ర పరిశ్రమల శాఖ సంయుక్త కార్యదర్శి బాలాజీ, కేంద్ర జౌళి శాఖ అదనపు కార్యదర్శి రోహిత్ కన్సల్, రాష్ట్ర జౌళి, చేనేత శాఖ డైరెక్టర్ అలుగు వర్షిణి, టీఎస్ఐఐసీ సీఈవో మధుసూదన్, ఢిల్లీ తెలంగాణ భవన్ ఓఎస్డీ సంజయ్ జాజు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

## ఖర్గేకే కూటమి పగ్గాలు!



**న్యూఢిల్లీ:** తీవ్ర చర్చోపచర్చల అనంతరం 'ఇండియా' కూటమి చైర్‌పర్సన్‌గా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎంపికయ్యారు. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఈ అత్యున్నత పదవికి పోటీదారుగా ఉన్న బీహార్ ము ఖ్యమంత్రి నితీశ్ కుమార్ శనివారం జరిగిన కూటమి వర్చువల్ సమావేశంలో తనకు పదవులపై ఆశ లేదని, కాంగ్రెస్‌కు చెందిన వేరెవరికైనా ఈ పదవి అప్పగించాలని సూచించినట్లు తెలుస్తోంది. సమావేశంలో నితీశ్ కుమార్‌ను కూటమి కన్వీనర్‌గా చేసే అంశం ప్రస్తావనకు వచ్చినప్పుడు ఇటీవ లే జెడి(యు) కొత్త అధ్యక్షుడిగా ఎన్నికయిన నితీశ్ ఈ పదవికోసం తనకు ఎలాంటి కోరిక లేదని అం టూ ఈ పదవి చేపట్టడానికి పెద్దగా ఆసక్తి చూపించలేదని సన్నిహిత వర్గాలు తెలిపాయి. వర్చువల్ సమావేశంలో నితీశ్‌ను ఇండియా కూటమి కన్వీనర్‌గా చేయాలన్న ప్రతిపాదన వచ్చిందని, అయితే నితీశ్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతను ఈ పదవికి ఎంపిక చేస్తే బాగుంటుందని నితీశ్ సూచించారని జెడి(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్ ఝా పాట్నాలో చెప్పారు. నితీశ్ పేరుకు ఎవరు కూడా అభ్యంతరం చెప్పలేదు కానీ తాను ఈ విషయాన్ని తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మ మతా బెనర్జీ, సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలే శ్ యాదవ్‌తో చర్చిస్తానని ఖర్గే చెప్పారు. కన్వీనర్ అనేది కూటమిలోని మరో పదవి అని, చైర్‌పర్సన్ తర్వాతి స్థానం అదేనని కూటమి వర్గాలు చెప్తున్నా యి. కాగా శనివారం జరిగిన వర్చువల్ సమావేశానికి తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీ తప్ప కూటమిలోని అన్ని పక్షాలు మిగతా 7లో..

## 5 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు

**కాళేశ్వరంపై విజిలెన్స్ విచారణ కొనసాగుతోంది**
**ఏడాది చివరికల్లా ఐదు లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగు నీరు**
**వర్షాకాలంలోపు చెరువుల పూడికతీత పనులు పూర్తి : నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా నిర్మాణ దశలోనే ఉన్న భారీ, మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణాలను యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి ఈ ఏడాది చివరికల్లా సుమారు ఐదు లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీటిని సరఫరా చేయాలనే లక్ష్యంతో ప్రణాళికా బద్ధం గా పనిచేయాల్సి ఉందని నీటి పారుదల శాఖ సంకల్పించింది. అంతేగాక త్వరితగతిన కొత్త ఆయకట్టును సృష్టించబోయే ప్రాజెక్టులకే అదనపు నిధులను కూడా కేటాయించి వాయువేగంగా ఆ ప్రాజెక్టుల నిర్మాణాలను పూర్తి చేయాల్సి ఉందని శనివారం జలసౌధలో నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు, సీనియర్ ఇంజినీరింగ్ అధికారులతో నిర్వహించిన ఉన్నతస్థా యి సమీక్షా సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ప్రాజెక్టుల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించడానికి పెద్దపీట వేయాలని, నాణ్యత విషయం లో ఎక్కడా రాజీపడవద్దని మంత్రి ఉత్తమ్ ఇంజినీరింగ్ అధికారులను ప్రత్యేకంగా ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ఆరు నెలల నుంచి ఏడాది కాల వ్యవధిలో నిర్మాణాలను పూర్తి చేయగలిగిన ప్రాజెక్టులను గుర్తించామని, ఆ ప్రాజెక్టుల నుంచి 4.5 లక్షల ఎకరాల నుంచి గరిష్టంగా 5 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టును సాగునీటిని సరఫరా చేయవచ్చునని స్పష్టమయ్యిందని, అందుకే ఆ ప్రాజెక్టులను మొదటి ప్రాధాన్యతా ప్రాజెక్టులుగా పరిగణిస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సమీక్షా సమావేశం అనంతరం మీడియాకు తెలియజేశారు. స్వల్పకాల వ్యవధిలో నిర్మాణాలను పూర్తి చేయగలిగిన ప్రాజెక్టులకు నిధులను కూడా పెం చుతామని, ఆ విధంగా నిర్దేశించుకొన్న లక్ష్యాలను సాధిస్తామన్నారు. రాష్ట్ర విభజనకు ముందు అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిర్మాణాలు చేపట్టిన ప్రాజెక్టులే నేటికీ నిర్మాణ దశలోనే ఉన్నాయని మంత్రి ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజాధనాన్ని సరైన రీతిలో ఖర్చు చేసి ప్రాజెక్టులను పూర్తిచేస్తామన్నారు. అంతేగాక గత ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున నిధుల వృథా, మిగతా 7లో..

## భువనగిరి మున్సిపాలిటీ అవిశ్వాసంపై స్టేను నిరాకరించిన హైకోర్టు





**చైర్మన్, చైర్మన్ అవిశ్వాసం ఈనెల 23 నే..?**
**ప్రధాన పోటీ కౌన్సిలర్ తంగళ్ళపల్లి శ్రీ వాణి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్ మధ్యనే**
**కీలకం కానున్న ఇద్దరు స్వతంత్ర కౌన్సిలర్లు**
**భువనగిరి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను ఎమ్మెల్యే కుంభం దక్కించుకునేనా?**
**బిఆర్ఎస్ వశమయ్యేనా..??**

7లో..

## నేటి నుంచి రాహుల్ భారత్ జోడో న్యాయ్ యాత్ర




**ఇంఫాల్:** అల్లర్ల బాధిత మణిపూర్ నుంచి రాహుల్ గాంధీ సారథ్యం లో భారత్ జోడో న్యాయ్ యాత్ర కు కాంగ్రెస్ పార్టీ ఆదివారం శ్రీకారం చుట్టనున్నది. నిరుద్యోగిత, ధ రల పెరుగుదల, సామాజిక న్యాయం వంటి సమస్యలపై ప్రధానం గా దృష్టి సారిస్తూ, లోక్‌సభ ఎన్నికలకు సన్నాహకంగా ఈ యాత్రకు ఉపక్రమించడం పార్టీ యత్నం. భారత్ జోడో న్యాయ్ యాత్ర 15 రాష్ట్రాలలో 100 లోక్‌సభ సెగ్మెంట్ల మీదుగా సాగుతుంది. రాహుల్ గాంధీ గతంలో దేశవ్యాప్తంగా సాగించిన యాత్ర మాదిరిగా ఇది 'పరివర్తన' యాత్రగా భాసిస్తుందని పార్టీ విశ్వసిస్తున్నది. పార్లమెంట్‌లో ప్రజల సమస్యల ప్రస్తావనకు ప్రభుత్వం తమకు అవకాశం ఇవ్వనందున భారత్ జోడో న్యాయ్ యాత్రకు ఉపక్రమిస్తున్నామని కాంగ్రెస్ వివరించింది. రాజ్యాంగంలో పొందుపరచిన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం సిద్ధాంతాలను మిగతా 7లో..

## ఆటో డ్రైవర్లకు జీవనభృతి ఇవ్వాలి

**నెలకు రూ.15వేలు ఇచ్చి ఆదుకోవాలి : సిద్దిపేటలో ఎంఎల్ఏ హరీశ్‌రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



ఆటో కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తానని మాజీ మంత్రి, సిద్దిపేట ఎంఎల్ఏ తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శనివారం సిద్దిపేట ఆటో క్రెడిట్ కోఆపరేట్ సోసైటీ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్స్‌కు నిర్వహించిన అటల పోటీలను ప్రారంభించి మాట్లాడారు. డ్రైవర్లకు నెలకు రూ. 15వేల జీవనభృతి ఇ వ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డ్రైవర్ల సమస్యలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. జిల్లా ఆటో క్రెడిట్ కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో అటల పోటీలు నిర్వహించడం రాష్ట్రానికి ఆదర్శమన్నారు. 1480 మంది ఆటో డ్రైవర్లు ఈ సొసైటీలో సభ్యులుగా ఉన్నారు. సిద్దిపేటకు వారు బ్రాండ్ అంబాసిడర్లు.పట్టణానికి వచ్చే అతిథులను గౌరవమర్యాదలతో గమ్యాలకు చేరుస్తున్నారని తెలిపా రు. డ్రైవర్లు ఉపాధి కోల్పోయారు. రాష్ట్రంలోని 6 లక్షల మంది డ్రైవర్లను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలన్నారు. మహిళలకు ఫ్రీ బస్ మంచి కార్యక్రమం, ఒకరికి మంచి చేయడానికి, ఇంకొకరి కడుపు కొట్టవద్దన్నారు. మిగతా 7లో..

## వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కల్వకుంట్ల కవిత బరిలో దిగాలి



**తొమ్మిదిన్నర సంవత్సరాలు ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ పరిపాలన సాగించారు**
**ప్రస్తుత ఎంపీ 25 కోట్ల నిధులలో నుంచి ఐదు కోట్లు కూడా ఖర్చు చేయకపోవడం దురదృష్టకరం**
**విలేకరుల సమావేశంలో**
**మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి**

3లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
14-01-2024
2

## రోడ్డు పై ప్రవహిస్తున్న డ్రైనేజీ నీరు



### పట్టించుకోని గ్రామ పంచాయతీ సిబ్బంది, పాలకవర్గం


టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

జిల్లాలోని గాంధారి మండలం తిమ్మాపూర్ గ్రామంలో రోడ్డుపై మురికి నీరు ప్రవహిస్తుందని, వ్యవసాయ క్షేత్రానికి వెళ్లేటప్పుడు మురికి నీటిలో నుండి దాటుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఉందని గ్రామస్తులు తెలిపారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. వెంటనే డ్రైనేజీ పనులు చేపట్టాలని, మురికి నీరు రోడ్డు పైకి రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. వ్యవసాయ క్షేత్రానికి వెళ్లేటప్పుడు మురికి నీరు నుండి నడుచుకుంటూ వెళ్లాలంటే రోడ్డు దాటకుండా మురికి నీరు మొత్తం రోడ్డుపై పారుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం, సిబ్బంది దృష్టికి తీసుకువెళ్లిన వారు స్పందించకపోవడం పట్ల, గ్రామం అభివృద్ధి చేయకపోవడం గ్రామ పంచాయతీ పాలకవర్గంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో డ్రైనేజ్ నిర్మించాలని లేదంటే వర్షాకాలం ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని, వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని, కాబట్టి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందు ఉండాలి

### అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా






టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందుండాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా పిలుపునిచ్చారు. నిజామాబాదు నగరం లోని శ్రీ రామ గార్డెన్స్ లో ఆర్యవైశ్య పట్టణ శాఖ ఆధ్వర్యంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా కు సన్మాన కార్యక్రమం, అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా వాసవి మాత పూజ కార్యక్రమం నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కంటేశ్వర్ ఆలయం నుంచి శ్రీ రామ గార్డెన్స్ వరకు ఆర్యవైశ్య సోదరులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఆర్యవైష్య సోదరులు అన్ని రంగాల్లో ముందు ఉండాలని కోరారు. వాసవి మాత ఆశీర్వాదంతో మనమందరం కలసి కట్టుగా ఉండి ముందుకు సాగుదాం అన్నారు. పేద ఆర్యవైశ్య కుటుంబ సభ్యులని వెలికి తీసి వారికీ అండగా ఉండాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉంది అన్నారు. రాజకీయంలో ఆర్యవైష్యులకు సముచిత స్థానం కల్పిస్తానని తెలిపారు. పేద ఆర్యవైశ్యల కోసం ఎన్నో సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న మన చిరకాల వాంఛ కార్పొరేషన్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి ద్రుష్టికి తీసుకెళ్తా అన్నారు. కేంద్రం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈడబ్ల్యూఎస్ ఒక వరం అన్నారు. పట్టణం లోని ఆర్యవైశ్య సంఘాలకు ఇప్పటి వరకు మా ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అన్నారు. ఆర్యవైశ్య సోదరులు ఏర్పాటు చేసుకున్న సంఘాలకు నిధులు మంజూరు చేస్తానన్నారు. నగరంలో ఇప్పటికైనా రాజకీయాలు పక్కన పెట్టి మన సంఘ అభివృధికి సహకరించాలని కోరుతున్నాను అన్నారు. నా గెలుపులో మీ పాత్ర మరవలేనిదే అన్నారు. ప్రతి ఒక్కరు కష్టపడి నా గెలుపుకు సహకరించారని అన్నారు. ఈ సందర్భంగా పట్టణ సంఘం అధ్యక్షుడు కొండా వీరశేఖర్, ప్రధాన కార్యదర్శి దేవత చంద్రశేఖర్, కోశాధికారి కాపర్తి వెంకటేష్, ఇల్లేందుల మమత ప్రభాకర్, సభ్యులు లభిషెట్టి శ్రీనివాస్, మామిడి రాజేందర్, సంతోష్, మహాకలి విజయ్, ప్రతాప్, పోచయ్య, విశ్వనాధం, మురలీదార్, రాజేందర్, పెద్ద ఎత్తున ఆర్యవైష్యులు, సోదరా సోదరీమణులు పాల్గొన్నారు.

## పిల్లలు గాలి పాటాలు ఎగుర వేసేటప్పుడు జాగ్రత్త వహించండి

### జిల్లా ఎస్ పి బాలస్వామి



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్

సంక్రాంతి పండగ సందర్భంగా చిన్నపిల్లలు గాలిపటాలు ఎగురవేసే సమయంలో పిల్లల తల్లీ తండ్రులు దగ్గరగా ఉండి గమనించాలని, విద్యుత్ తీగలు లేకుండా వుండే ప్రదేశాలను చూసుకోవాలని బిల్డింగ్ పైన ఎగుర వేసేటప్పుడు చుట్టూ రోలింగ్ ఉండేటట్టు చూసుకోవాలని మెదక్ జిల్లా ఎస్ పి కార్యాలయంలో మీడియా సమావేశంలో ఎస్పి బాల స్వామి తెలిపారు. అదే విధంగా మెదక్ ప్రజలు సంతోషంగా సంక్రాంతి సంబరాలు జరుపుకోవాలని కోరారు.

## అన్ని సంఘాల నాయకులకు అయోధ్య శ్రీరాముని అక్షింతలు అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి



జిల్లాలోని బిజెపి మండల కేంద్రంలో అయోధ్య రామ మందిరం అక్షింతలను అన్ని సంఘాలకు శనివారం అందజేశారు. ప్రతి ఒక్కరికి అయోధ్య రామ మందిరం అక్షింతలు అందేవిదంగా చూడాలని హనుమాన్ మందిరంలో హనుమాన్ భక్తులు అందజేసారు. ఈ కార్యక్రమానికి అందాల నరేందర్, దుంప నర్సింలు, తిరుపతి, రాములు, శివ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ది రామేశ్వర ఆలయ ప్రాంగణంలో భారత నాట్యం

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి



జిల్లాలోని ప్రసిద్ధిచెందిన బికనూర్ శ్రీ సిద్ధి రామేశ్వరాలయంలో ఈ నెల 14 న ఆదివారం సాయంత్రం 6 గంటలకు శ్రీ సిద్ధి రామేశ్వరాలయ ఆవరణలో జరిగే సిద్ధి రామేశ్వర దేవస్థానం వద్ద ఓం నమో శివాయ, భరతనాట్య కార్యక్రమంకు జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బిక్కనూర్ సిద్ధి రామేశ్వరం ఆలయం వద్ద భరతనాట్యం ఏర్పాటు పనులను పరిశీలించారు. ఈ దేవాలయం అతి ప్రాచీనమైన దేవాలయం అన్నారు. సాంస్కృతి సంప్రదాయాలను కాపాడడానికి కల ప్రదర్శన దోహదపడుతుందని పేర్కొన్నారు. దాతలు కావూరి కుటుంబం సహకారంతో కోనేరు ప్రాంగణంలో పునరుద్ధరణ పనులు చేపట్టారని చెప్పారు.



## అంగన్వాడి టీచర్ అవతార మెత్తిన ఆయా...

### పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు

### టీచర్ గా అవతారమెత్తిన ఆయాపై గ్రామస్తుల ఆగ్రహం

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి




జిల్లాలోని రామరెడ్డి మండలం ఉప్పల్ వాయి గ్రామంలో అంగన్వాడీ టీచర్ గత 4 నెలలుగా ఖాళీగా ఉందని, ఖాళీ ఉన్న పోస్టుకు ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వకుండా గ్రామానికి సంబంధించిన ఆయమ్మను అంగన్వాడి టీచర్ గా క్యాతం లావణ్యను ఎలా భర్తీ చేస్తారని జిల్లా కలెక్టర్ కార్యాలయం సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పల్ వాయి గ్రామానికి చెందిన దొనుకంటి రేఖ, బత్తుల నవీన, దొనకంటి గంగాధర్ మాట్లాడుతూ ఉప్పల్ వాయి గ్రామానికి చెందిన 1 వ నెంబర్ అంగన్వాడీ కేంద్రం టీచర్ పోస్టు గత 4 నెలలుగా ఖాళీగా ఉందని, 3 వ అంగన్వాడి కేంద్రంలో ఆయమ్మగా పనిచేస్తున్న క్యాతం లావణ్య 1వ అంగన్వాడి టీచర్ గా పనిచేస్తుందన్నారు. అంగన్వాడి టీచర్ గా ఏ జీవో ప్రకారం పని చేస్తుందని, ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ కు శనివారం గ్రామస్తులు ఫిర్యాదు తెలిపారు. ఇంటర్, డిగ్రీ, పీజీ చేసినవారు చాలామంది ఉన్నారని, ఎలాంటి నోటిఫికేషన్ వేయకుండా అంగన్వాడి టీచర్ గా ఎలా విధులు నిర్వహిస్తుందని తెలిపారు. ఆయా నుండి టీచర్ గా అవతారమెత్తిన లావణ్య పై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ విషయంపై జిల్లా అధికారులు వెంటనే స్పందించి ఖాళీగా ఉన్న అంగన్వాడి టీచర్ పోస్టుకు వెంటనే నోటిఫికేషన్ వెయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రతన్, శ్రీనివాస్, మోహన్, నర్సింలు, స్రవంతి, సుకన్య, యాదగిరి, భూదేవి, తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు ఫిర్యాదు చేస్తే సహించేది లేదు

### తప్పుదోవ పట్టిస్తున్న బిజెపి నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - రాజంపేట - కామారెడ్డి



పట్టా భూమిలో నాల కన్వర్షన్ చేసుకుంటే కొందరు బిజెపి నాయకులు అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని జూకంటి సుధాకర్ రెడ్డి పత్రికా ప్రకటనలో శనివారం తెలిపారు. 1956 సం. నుండి మా పూర్వీకుల నుండి సర్వే నంబర్ 637 మొత్తం భూమి 7 ఎకరాల 29 గుంటల భూమి అప్పటి నుండి పట్టాదారులము. ప్రభుత్వ ఆసుపత్రికి దానంగా రెండు ఎకరాల భూమి ని ఇచ్చామన్నారు. దీనిపై కొందరు రాజకీయ దురుద్దేశంతో కొన్ని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. 2020 సం.లో దీనిపై మా వంశానికి చెందిన జూకంటి రామచంద్ర రెడ్డి సర్వేకు చాలన్ కట్టగా డిసెంబర్ 12 2020 సర్వే చేయగా ఆసుపత్రికి 1:30 రోడ్డుకు 17 గుంటలు వదిలి, సెట్ బ్యాక్ వదిలి గోడ నిర్మాణం ప్రవారీ గోడ నిర్మాణం జరిగిందన్నారు. మొత్తం భూమి రెండు ఎకరాల ఏడు గంటల భూమి ప్రభుత్వ ఆసుపత్రి ఆధీనంలో కలిగి ఉన్నదని, ప్రభుత్వ ఆసుపత్రికి ఎంత ఉంది భూమి అని సర్వే చేసి ఇచ్చామన్నారు. నాలా కన్వర్షన్ వీరికి ఎవరు ఇస్తారో తెలియని అజ్ఞానులని, అవగాహన లేకుండా మాట్లాడడం, నోటికి ఏ విధంగా వస్తే అది మాట్లాడటం సరి కాదన్నారు. తప్పుడు డాక్యుమెంట్ అయితే మీ పై పోలీస్ కేసులు ఎందుకయ్యాయని, దీని పై కావాలని కొందరు తప్పుడు ప్రచారం చేసుకుంటూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని వారు పేర్కొన్నారు. ఏదైనా మీ అభ్యంతరం ఉన్నచో మళ్ళీ సర్వే చేయించుకోండని, ఇలాంటి తప్పుడు ప్రచారం చేసుకుంటూ పోతూ ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు వెనకాడమని హెచ్చరించారు.

## అదుపు తప్పి భోల్తా పడ్డ కోళ్ల వ్యాన్

టైమ్స్ ఆఫ్ వార్త - రామాయంపేట - మెదక్



మెదక్ జిల్లా రామాయంపేట మండల పరిధిలోని 44 వ నంబర్ జాతీయ రహదారి పై శనివారం ఉదయం ఆరు గంటల ప్రాంతంలో రామాయంపేట రహదారి చౌరస్తా వద్ద కోళ్ల డీసీఎం వ్యాన్ భోల్తా పడింది. ఈ సంఘటనలో డ్రైవర్, క్లినర్ లు స్వల్ప గాయాలయ్యాయి. కోళ్లు చెల్లచెదురుగా పడి, దాదాపు 150 కోళ్లు మృత్తి చెందాయన్నారు.

## తల్లీ ని హత్య చేశాడాని ఇంటికి నిప్పు పెట్టిన బంధువులు

టైమ్స్ ఆఫ్ వార్త - నర్సాపూర్ - మెదక్



మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం జయరాం తండాలో శనివారం గ్రామానికి చెందిన మాలోత్ చక్రి వయసు 50 సం.లు గల మహిళా ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని, ఆమె కుమారుడు మాలోత్ మోహన్ తల్లి ని హత్య చేసి, ఆత్మహత్య చేసు కున్నట్లు ఇతరులు భావించే విదంగా సృష్టించాడు. మోహన్ పై కోపోద్రోకులై బంధువులు, గ్రామస్తులు ఇంటికి నిప్పు పెట్టారు. ఈ సంఘటనలో ఇల్లు పూర్తి గా కాలిపోగా, స్థానికుల సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న ఫైర్ సిబంధి మంటలను ఆర్పీ కేసు నమోదు చేసుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించారు.

## జిల్లా ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి



కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఆనందాల సంక్రాంతి రోజున ప్రజలు చేపట్టే కార్యక్రమాలన్నీ విజయవంతం కావాలని కోరుతూ, ప్రజలు సంక్రాంతి పండగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండగ వేళ తెలుగు లోగిళ్లు అలనాటి అనుభూతులకు వేదికలుగా మారుతాయని ప్రతి ఒక్కరు తమ తమ ఇళ్ళకు పండగ సమయానికి చేరుకొని సందడిగా మారుతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేకించి ఉదయం వేసే ముగ్గులు, గొబ్బెమ్మలు అక్కడ ఉండే సందడి ఎంతో ఆనందాన్నిస్తుందని, ధాన్యం ఇళ్ళకు రావడంతో పాటు సిరిసంపదలతో రైతులతో పాటు అందరూ జరుపుకొనే ఈ సంక్రాంతి పండగ ప్రజల్లో ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకొందని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గ్రామాలతో పాటు ప్రస్తుతం పట్టణాల్లో సైతం భోగి మంటలు, ముగ్గులు, గంగిరెద్దులు, హరిదాసు పాటలు, గాలిపటాల సందడితో పాటు ఇళ్ళల్లో పిండివంటల తయారీతో సంక్రాంతి శోభను సంతరించుకొని మంచి వాతావరణంలో ప్రజలు గడుపుతారని తెలిపారు. గాలిపటాలు ఎగురవేసే సమయంలో విద్యుత్తు వైర్లు, ఇళ్ళపై అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆనందోత్సాహాల మధ్య పండగ జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ జితేష్ వి పాటిల్ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
14-01-2024


# వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కల్వకుంట్ల కవిత బరిలో దిగాలి

**తొమ్మిదిన్నర సంవత్సరాలు ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ పరిపాలన సాగించారు**

**ప్రస్తుత ఎంపీ 25 కోట్ల నిధులలో నుంచి ఐదు కోట్లు కూడా ఖర్చు చేయకపోవడం దురదృష్టకరం**

**విలేకరుల సమావేశంలో మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




టిఆర్ఎస్ పార్టీని స్థాపించిన కేసీఆర్ అధ్యక్షతన 14 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత అన్నిరాజకీయ పార్టీల ను ఒప్పించి రాజ్యాంగ బద్ధంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా తొమ్మిదిన్నర సంవత్సరా లు ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కులమ తాలకు అతీతంగా రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి దిశగా కేసీఆర్ పరిపాలనను సాగించార న్నారు. 2023 ఎన్నికల్లో ప్రజాక్షేత్రానికి వెళ్ళిన ప్పుడు ప్రతిపక్ష పార్టీ, ప్రస్తుత అధికార పార్టీ అయిన కాంగ్రెస్ ఆచరణలో అసాధారనమయిన మోసపూరిత హామీలను ప్రజలముందు ఉంచి 6 గ్యారంటీలు, 420 హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసి ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ 6 గ్యారెంటీలతో పాటుగా 420 హామీలు ప్రజలకు అందే వరకు మా పార్టీ తరపున ప్రజల పక్షాన పోరాటం చేస్తామని ఆయన చెప్పారు. అయితే ఈ విలేకరుల సమావేశ ముఖ్య ఉద్దేశం మాజీ ఎంపీ ప్రస్తుత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీచేయాలని సీనియర్ నాయకులు, ఉద్యమకారులుగా ఆహ్వానిస్తూ డిమాండ్ చేస్తున్నాం అన్నారు. గతంలో ఎంపీ గా ఉన్నప్పుడు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత కల్వ కుంట్ల కవిత గారికే దక్కిందని, తన హయాంలో 2014 నిజామాబాద్‌కు మెడికల్ కళాశాల, రెండు కేంద్రీయ విశ్వ విద్యాలయాలు, నందిపేట్ లో సెజ్ , రైల్వే లైన్లు, రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం అభివృద్ధి, నిజామాబాద్ ప్రజల చిరకాల కోరిక అయిన పసుపు బోర్డ్ తేవడానికి, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కోసం పార్లమెంట్ లో గళం విప్పి విశ్వప్రయత్నాలు చేసిన ఘనత కవితక్కకే దక్కుతుందన్నారు. తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పిన ఘనత కవితకే దక్కుతుందన్నారు. అదేవిధంగా ఉత్తమ పార్లమెంటే రియన్ అవార్డ్ అందుకున్న కవిత నిజామాబాద పార్లమెంట్ అభివృద్ధి కోసం 23.15 కోట్లు ఎంపీ లార్డ్స్ ఖర్చు చేసిన ఘనత కవితకే సాధ్యమైందన్నారు. ప్రస్తుత పార్లమెంట్ సభ్యుడు నియోజకవర్గం కోసం 25 కోట్ల ఎంపీ లార్డ్స్ నుంచి కనీసం 5 కోట్లు కూడా ఖర్చు పెట్టకపోవడం దరదృష్టికరం అన్నారు. కేంద్రంలో వారి బిజెపి ప్రభుత్వం ఉన్నప్పటికి నియోజకవర్గ అభివృద్ధి కోసం చేసింది గుండు సున్నా అన్నారు. దీన్ని నిజామాబాద్ ప్రజలు గమనిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం పార్లమెంట్ లో 2014 నుంచి 2019 వరకు ఒక్క కవితనే 284 ప్రశ్నలు వేసి కేంద్రప్రభుత్వాన్ని నిలదీశారన్నారు. స్థానిక నిజామాబాద్ ప్రజల సమస్యల పట్ల అవగాహన ఉన్న ఉద్యమ నాయ కురాలు కవిత మళ్ళీ నిజామాబాద్ పార్లమెంట్ నియోజక వర్గం నుంచి పోటీ చేయాలని, నియోజకవర్గం అభివృద్ధి బాటలో తీసుకెల్లాల్సిందిగా జిల్లా ప్రజల పక్షాన డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సుజిత్ సింగ్ ఠాగూర్, మాజీ జిల్లా అధికార ప్రతినిధి ఎనగందుల మురళి, నగర మాజీ కార్పొరేటర్, నగర ప్రధాన కార్యదర్శి కరిపే రాజు, వంజరి మాజీ నిజామాబాద్ యువజన విభాగం అధ్యక్షుడు, సత్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# కలుషిత నీటితో గాంధీనగర్ వాసుల ఇక్కట్లు

**స్పందించిన మున్సిపల్ కమీషనర్**

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి



మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డ్ గాంధీ నగర్ లో కలుషిత నీటితో బస్తీ వాసులు తాగునీటి కోసం తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. గాంధీ నగర్ లో సుమారు 350 కుటుంబాలు ఉండగా మిషన్ భగీరథ ద్వారా బస్తీ వాసులకు తాగునీరు అందుతుంది. గత నెల రోజులుగా పైప్ ద్వార వచ్చే నీరు పూర్తిగా కలుషిత మై వస్తుండటంతో బస్తీ వాసులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కలుషిత నీరు ఎక్కడి నుండి వస్తుందో తెలియక బస్తీ వాసులు అయోమయానికి గురయ్యారు. బస్తీ వాసుల తాగునీటి సమస్య పై కాంగ్రెస్ యువ నాయకులు ఎండి జావిధ్ ఖాన్ నేతృత్వంలో స్థానిక మున్సిపల్ కమిషనర్ గాదె రాజు ఫిర్యాదు చేయగా తక్షణమే కమీషనర్ స్పందించి తన సిబ్బంది నీ పంపించారని జావిధ్ ఖాన్ తెలిపారు. పైప్ లైన్ పగిలిందనే అనుమానం తో మూడు చోట్ల తవ్వకాలు చేపట్టగా ఎట్టకేలకు పైప్ పగిలిన ఆనవాలు దొరకడం తో మున్సిపల్ సిబ్బంది మరమ్మత్తులు చేపట్టి బస్తీ వాసుల తాగునీటి సమస్యను పరిష్కరించారని తెలిపారు. ఈ సందర్భంగా సమస్య పై వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేసిన కమీషనర్ గాదె రాజు కు బస్తీ వాసులు ధన్యవాదాలు తెలిపారు. అలాగే తాగునీటి సమస్యను అధికారి దృష్టి కి తీసుకువెల్లి దాని పరిష్కారానికి కృషి చేసిన జావిధ్ ఖాన్ ను బస్తీ వాసులు అభినందించారు.

# మీడియా మిత్రులకు ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు

**డి.జే.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి విజయ్ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆనందాల సంక్రాంతి రోజున ప్రజలు చేపట్టే కార్యక్రమాలన్నీ విజయవంతం కావాలని కోరుతూ ప్రజలు సంక్రాంతి పండగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని డీ.జే.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి విజయ్ కుమార్ అన్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకొని డీ.జే.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి విజయ్ కుమార్ మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండగ వేళ తెలుగు లోగిళ్లు అలనాటి అనుభూతులకు వేదికలుగా మారుతాయని ప్రతి ఒక్కరు తమ తమ ఇళ్ళకు పండగ సమయానికి చేరుకొని సందడిగా మారుతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేకించి ఉదయం వేసే ముగ్గులు, గొబ్బెమ్మలు అక్కడ ఉండే సందడి ఎంతో ఆనందాన్నిస్తుందని ధాన్యం ఇళ్ళకు రావడంతో పాటు సిరి సంపదలతో రైతులతో పాటు అందరూ జరుపుకొనే ఈ సంక్రాంతి పండగ ప్రజల్లో ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకొందని డీ.జే.ఫ్ రాష్ట్ర కార్యదర్శి విజయ్ కుమార్ అన్నారు. గ్రామాలతో పాటు ప్రస్తుతం పట్టణాల్లో సైతం భోగి మంటలు, ముగ్గులు, గంగిరెద్దులు, హరిదాసు పాటలు, గాలిపటాల సందడితో పాటు ఇళ్ళల్లో పిండివంటల తయారీతో సంక్రాంతి శోభను సంతరించుకొని మంచి వాతావరణంలో ప్రజలు గడుపుతారని తెలిపారు. గాలి పటాలు ఎగురవేసే సమయంలో విద్యుత్తు వైర్లు, ఇళ్ళపై అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆనందోత్సాహాల మధ్య పండగ జరుపుకోవాలని విజయ్ కుమార్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర డీ.జే.ఫ్ కార్యదర్శి విజయ్ కుమార్ రాష్ట్ర ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

# మైనారిటీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన

**బాన్సువాడ డి.ఎస్.పి జగన్నాథ రెడ్డి.**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



తెలంగాణ స్టేట్ మైనారిటీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ (టీఎస్ ఎం ఇ ఎస్ ఏ ) బాన్సువాడ డివిజన్ నూతన సంవత్సరం 2024 క్యాలెండర్‌ను శనివారం బాన్సువాడ డి.ఎస్.పి జగన్నాథ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి జగన్నాథరెడ్డి మాట్లాడుతూ... మైనారిటీ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ తన చేతుల మీదుగా ఆవిష్కరించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.. టి ఎస్ మెసా సభ్యులు ఉద్యోగుల గురించే కాకుండా సమాజానికి ఉపయోగపడే మంచి కార్యక్రమాలు కూడా చేసి సంఘానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టి ఎస్ మెసా డివిజన్ అధ్యక్షులు వహాబ్ మాట్లాడుతూ... మైనారిటీ ఉద్యోగుల సమస్యలపై అహర్నిశలు కష్టపడుతున్న తెలంగాణ రాష్ట్ర టీఎస్ మేసా అధ్యక్షులు ఫరూక్ కి అలాగే కామారెడ్డి అధ్యక్షులు బషీర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం బాన్సువాడ అధ్యక్షులు సయ్యద్ వహాబ్, కార్యదర్శి సయ్యద్ హాజీ, కోశాధికారి సయ్యద్ అబ్దుల్ రజాక్, అసోసియేట్ అధ్యక్షులు ఖలీల్ అహ్మద్, యూనియన్ సభ్యులు తాహిర్ అలీ, కలీం, షోయబ్ అమేర్, రజాక్, అహ్మద్, అక్బర్, షాహిద్, విజయ్, మైనారిటీ ఉద్యోగులు, తదితరులు, పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై అం కోల్ గ్రామంలో అధికారుల అవగాహన సదస్సు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

భారత సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా శనివారం అంకోల్ గ్రామం నస్రుల్లాబాద్ మండలం లో కేంద్ర ప్రభుత్వ పథకాలపై వివిధ శాఖల అధికారులు తమ శాఖల వారి పథకాల ప్రకారము వివరించడం జరిగింది. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ బ్యాంక్ మేనేజర్ సందీప్ కెనరా బ్యాంక్ రుణాలపై గ్రామస్తులకు వివరించారు , వ్యవసాయ శాఖ సాంకేతిక యాజమాన్య సంస్థ ( ఆత్మ) అసిస్టెంట్ టెక్నాలజీ మేనేజర్ జె.ప్రియాంక ( ఏటీఎం) పిఎం కిసాన్ గురించి , పంటలపై డ్రోన్ తో మందుల పిచికారీ చేసుకోవాలని రైతులకు చెప్పడము జరిగినది. ఈ కార్యక్రమంలో ఉజ్వల భవిత ఇండియన్ గ్యాస్ అధికారి సందీప్ , ఆరోగ్యశ్రీ శాఖ అధికారి సుధీర్ , ఆరోగ్య శాఖ అధికారి పల్లవి ఆరోగ్య కార్యకర్త ,ఆశా వర్కర్లు శ్రావణి,లక్ష్మి పాల్గొనడం జరిగింది. అదేవిధంగా కేసిసి, ఈ- కేవైసీ గురించి కూడా చెప్పడం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాయిలు , బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి చందూరి హన్మాండ్లు, గ్రామ ప్రజలు, తదితరులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# 3 విప్లవ కమ్యూనిస్ట్ పార్టీల ఐక్యత మహాసభల పోస్టర్లు ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయడానికి 3 విప్లవ కమ్యూనిస్ట్ పార్టీలు సి పి ఐ ఎం ఎల్ ప్రజా పందా, సిపిఐఎం ల్ పీసీసీ, సిపిఐ ఎంఎల్ ఆర్ఐ ల ఐక్యత విలీన మహా సభలు జరుగడం కార్మిక, కర్షక, విద్యార్థి మేధావులకు స్ఫూర్తిదాయకంగా నిలవనుందని సిపిఐ-ఎంఎల్ ప్రజాపందా కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ అన్నారు. శనివారం కామారెడ్డి లో జాతీయస్థాయి 3 విప్లవ పార్టీల ఐక్యతా మహాసభల వాల్ పోస్టర్లు, కరపత్రాల ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలు ఏర్పాటైన నాటినుండి భౌతిక పరిస్థితులకు అనుగుణంగా సరైన పంథా కార్యక్రమాన్ని ఆచరణ నిర్మాణ, సమస్యలను ఎదుర్కొంటుందని తద్వారా అనేక చీలికలు రావడంతో దేశంలో బలమైన విప్లవోద్యమం నిర్మాణం కాలేకపోయిందన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సిద్ధాంత ఆచరణతో ప్రజా ఉద్యమాన్ని నిర్మించటమే శాస్త్రీయ మార్క్సిజమని అన్నారు.
అతివాద, వాగాడంబరముతో మిత వాద పోకడలు విప్లవోద్యమానికి నష్టమన్నారు. భారతదేశం పెట్టుబడి దారి వ్యవస్థ గా గుర్తించిన విప్లవ కమ్యూనిస్ట్ పార్టీలు సరైన విప్లవ పందా రూపొందించి ఆచరించడం కోసం 3 పార్టీలు ఐక్యత చర్చలు జరిపి ఒకే పార్టీగా ఏర్పడాలని భావించాయని అందుగాను దేశంలో 14 రాష్ట్రాలలో ఉన్న పీసీసీ సిపిఐ ఎంఎల్, సిపిఐ ఎంఎల్ ప్రజా పందా, సిపిఐఎంఎల్ అర్ ఐ లు ఒకే పార్టీగా నిర్మాణం కావడం కమ్యూనిస్టు పార్టీలకు ఒక ముందడుగుగా భావించాలని అన్నారు. ఈ మహాసభలకు కార్మికులు, కర్షకులు విద్యార్థులు మేధావులు, ప్రజాస్వామిక వాదులు, సహకరించి విజయ వంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా జిల్లా నాయకులు జి ప్రకాష్, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు జి సురేష్, నాయకులు బి కిషోర్, అనీష్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సి ఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మదన్ మోహన్ చిత్ర పటానికి పాలాభిషేకం

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చిత్ర పటానికి పాలాభిషేకం శనివారం నిర్వహించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషితో ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కొరకు 10 కోట్ల నిధులు మంజూరు కావడంతో సదాశివనగర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మదన్ మోహన్ ఫొటోకు పాలాభిషేకం నిర్వహించారు.

# వీరశైవ ధర్మ ప్రచార సంఘం ఉమ్మడి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కందారే దిగంబర్ నియామకం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



వీరశైవ ధర్మ ప్రచార సంఘం ఉమ్మడి రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షుడిగా కామారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ అధ్యక్షుడు కందారే దిగంబర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర చైర్మన్ నేత జ్ఞానేశ్వర్ అధ్యక్షతన అధ్యక్షులు జగదేవ్ హిరేమార్ సమక్షంలో ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని, సంఘం అభివృద్ధి, ధర్మ ప్రచారం, ఇతరత్రా అంశాలపై కులం కుశంగా చర్చించుకొని నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. వీరశైవ ధర్మ ప్రచార రాష్ట్ర సంఘం నేతలు తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతకు సంపూర్ణ స్థాయిలో న్యాయం చేసి, అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. తన నియమకానికి సహకరించిన రాష్ట్ర నాయకులు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు, ధన్యవాదాలు, తెలిపారు.

# పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు : ఏబీవీపీ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




బాన్సువాడ పట్టణంలోని కొన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కి వారి ఇష్టానుసారం వ్యవహరిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఏబీవీపీ బాన్సువాడ పట్టణ కార్యదర్శి హనుతేజ్ అన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొన్ని ప్రైవేటు పాఠశాలలు సంక్రాంతి సెలవు దినాలలో పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆరోపించారు. వారి తీరు మారకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రత్యేక తరగతులు కొనసాగిస్తున్న ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు ఇప్పటికైనా అర్థం చేసుకొని మానుకోవాలని హెచ్చరించారు. లేనట్లయితే భవిష్యత్తులో ఎదురయ్యే పరిణామాలకు వారే బాధ్యత వహించవలసి ఉంటుందని ఘాటుగా హెచ్చరించారు. ఏబీవీపీ ముఖ్య నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఉమ్మడి నిజామాబాద్ జిల్లా విద్యార్థులకూ ప్రజలకు బోగి,సంక్రాతి,కనుమ శుభాకాంక్షలు

**( ఏఐఎస్బి ) జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్..**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



ఉమ్మడి నిజామాబాద్ జిల్లా విద్యార్థులకూ ప్రజలకు, ఉద్యోగులకు బోగి,మకర సంక్రాతి,కనుమ పండగ శుభాకాంక్షలు అని ( ఏఐఎస్బి ) ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు భోగభాగ్యలతో "బోగి"ని,సకల సంపదలతో సరదాలు పంచె "సంక్రాతి"ని,కన్నుల పండుగతో "కనుమ"నూ అందరు జరుపుకోవాలని ఆయన కోరారు. బోగి మంటలు,పిల్లలు గాలి పటాల సందడితో పాటు మన తెలంగాణ సంప్రదాయ సకినాల పిండి వంటలతో కొలహాలంగా ఈ పండుగను అందరు జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ నూతన సంవత్సరం లో అన్ని శుభాలే సమాకూరాలని అనుకున్న పనులన్ని నెరవేరాలని,ఈ ఏడాది పొడుగునా ఇంటింటా సిరుల కాంతులు విలసిల్లాలని ఆయన భగవంతుడుని కోరారు.

# తాడ్కోలులో ఘనంగా అయ్యప్ప పడిపూజ



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం తాడ్కోలులో అయ్యప్ప పడిపూజశనివారం ఘనంగా జరిగింది. సన్నిధానంలో భూమిరెడ్డి, తన్మయి ఆధ్వర్యంలో అయ్యప్పకు అభిషేకాలు నిర్వహించి మెట్ల పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం శర్మ, మల్లికార్జున్, గంగరాజులు, నారాయణ రెడ్డి, సతీష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, స్వాములు, మహిళలు, భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (14-01-24)fF_times of varha main (13-2).qxd 1/14/2024 6:24 AM Page 4



# నగదు రహిత వైద్యాన్ని అందించాలి

**రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు ఎలాంటి వాటా (కంట్రిబ్యూషన్) లేకుండా నగదు రహిత వైద్యాన్ని అన్ని కార్పొరేట్, ప్రైవేటు, వైద్య శాలలో ఎలాంటి సీలింగు లేకుండా అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం మల్లు స్వరాజ్యం ట్రస్ట్ భవనంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం పెన్షనర్లను అనేక విధాలుగా ఇబ్బందులకు గురిచేసిందని ఫలితం అనుభవించిందని ఆయన అన్నారు.

డి ఏ ల విడుదల, పి ఆర్ సి తదితర దీర్ఘకాలంగా పెండింగ్ లోనున్న రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించేందుకు తక్షణమే సంఘాలతో సంప్రదింపులు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. సంఘ నిర్మాణం, ఈపీఎఫ్ పెన్షనర్ల కనీస పెన్షన్ తొమ్మిది వేల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పత్రికా విలేకరుల సమావేశంలో గౌరవ అధ్యక్షుడు శాస్త్రుల దత్తాత్రేయరావు, జిల్లా అధ్యక్షులు కే. రామ్మోహన్రావు, ప్రధాన కార్యదర్శి మదన్మోహన్, కోశాధికారి ఈవిల్ నారాయణ, ఉపాధ్యక్షుడు లావు వీరయ్య, భోజరావు, జాయింట్ సెక్రెటరీ లక్ష్మీనారాయణ, అశోక్, ఈపీఎస్ పెన్షనర్ల జిల్లా కన్వీనర్ అద్దంకి ఉషాన్, రాధా కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## స్పీడ్ బ్రేకర్ల కోసం గ్రామస్తుల రాస్తారోకో

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**



నిజామాబాద్-బోధన్ ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలని, రోడ్డుపై డివైడర్ లు, స్పీడ్ బ్రేకర్లు వేయించాలని కోరుతూ నెహ్రూనగర్ గ్రామస్తులు రాస్తారోకో నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు మృతి చెందగా, ఒక యువకుని తీవ్ర గాయాలయ్యాయి. ఈక్రమంలో గ్రామంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లు, డివైడర్లు వేయించాలని కోరుతూ శనివారం రోడ్డుపై బైఠాయించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గ్రామస్తులను సముదాయించి రాస్తారోకో విరమించాలని కోరారు. ఆర్ బి అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకోను విరమించారు.

## క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నలంద కళాశాల బృందం

**ప్రకృతమ్మ సేవలో నేనుసైతం**

**తెలంగాణ జన సమితి జిల్లా అద్యక్షుడు డోలి సత్యనారాయణ**

**నలంద కళాశాల ఆవరణలో సంస్థ క్యాలెండర్ ఆవిష్కరణ**

**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**



ప్రకృతమ్మ సేవే పరమావధిగా నేనుసైతం కుటుంబం పయనిస్తుందని తెలంగాణ జన సమితి జిల్లా అద్యక్షుడు డోలి సత్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి నేనుసైతం స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు రూపొందించిన 2024 సంవత్సర క్యాలెండర్ ను శనివారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భావి తరాలకు బతికున్న భూమిని బహుమతిగా ఇవ్వాలనే చైతన్యాన్ని ప్రజల్లో నింపుతూ నేనుసైతం సంస్థ బాధ్యులు గత 16 సంవత్సరాలుగా అకుంఠిత దీక్షతో ముందుకు సాగుతున్నారన్నారు. నేనుసైతం సంస్థను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ప్రకృతమ్మకు కొంతైనా సేవ చేయాలని పిలుపునిచ్చారు. సంస్థ బాధ్యులు రూపొందించిన 2024 క్యాలెండర్ అందరినీ ఆకట్టుకునే విధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కలాశాల ఉపాధ్యాయులు గట్ల శ్రీపాల్ రెడ్డి, పి. కృష్ణారావు, కాపరబోయిన శంకర్, రవిశంకర్, విద్యార్థినులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో కాంగ్రెస్‌ని మరింత బలోపేతం చేయండి

**కాంగ్రెస్‌లో చేరిన మూసాపేట్ డివిజన్ కు చెందిన 30 మంది బి ఆర్ఎస్ నాయకులు..**

**కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన ఇంచార్జి బండి రమేష్....**

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**



కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ సమక్షంలో మూసాపేట్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేందర్, డివిజన్ అధ్యక్షులు సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో పాండురంగ నగర్ కాలనీ మోతి నగర్ మాజీ అధ్యక్షులు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సర్దార్ ఇంద్రజిత్ సింగ్ తో వాసు, మహాదేవ్, విద్యాసాగర్ రాజేశ్వరరావు, సతీష్, దినేష్, 30 మంది బి ఆర్ఎస్ నాయకులు వీరందరినీ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ పార్టీ కండువా కప్పి పార్టీలో సాధనంగా ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క విధివిధానాలు మరియు సంక్షేమ పథకాలు అమలు తీరుకి ఆకర్షితులై వీరందరూ కాంగ్రెస్ పార్టీలోకి రావడం జరిగింది. ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ఎలక్షన్ సమయంలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తుందని చెప్పడం జరిగినది. రాబోయే రోజుల్లో మరింత మంది పార్టీలోకి చేరడానికి సంసిద్ధత వ్యక్తం చేస్తున్నామని తెలియజేయుట మైనది. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యనిర్వాహక అధ్యక్షులు మల్లేష్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తూము వేణు, తూము సంతోష్ సీనియర్ నాయకులు కే శ్రీనివాస్, నరసింహ యాదవ్, డివిజన్ ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, బిక్షపతి ముదిరాజ్, జె. నరసింహులు, ఎస్ ప్రతాప్, బి. బాల రంగప్ప, తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి సయ్యద్ మిస్బావుద్దీన్, యువజన కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు సచిన్, పల్లపు వేణు, కిరణ్ సాయి, సాత్విక్, నయీమ్, కావేటి నాగార్జున, నజీర్, మోసిన్, కోటిరెడ్డి, ఆనంద్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శేఖర్ గౌడ్,రూపేష్, ఎన్ ఎస్ యు ఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి వంశీ, సాయి, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## పండుగపూట విషాదం

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల పరిధిలోని బీచుపల్లి జాతీయ రహదారి 44పై శనివారం తెల్లవారుజామున గంటలకు ప్రైవేటు ట్రావెల్ బస్సు అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో షార్ట్ సర్క్యూట్‌తో చెలరేగడంతో ఒక మహిళ సజీవ దహనం కాగా, మరో ఏడుగురు గాయపడగా క్షతగాత్రులను కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించా రు. మృతి చెందిన మహిళను హైదరాబాద్‌కు చెందిన మాలతి (40)గా పోలీసులు గుర్తించారు. ఎస్పి రుతురాజ్ వివరాల ప్రకారం.. శుక్రవారం రాత్రి 11 గంటలకు హైదరాబాద్ నుంచి 32 మం ది ప్రయాణికులు ఆన్‌లైన్‌లో టికెట్లను బుక్ చేసుకోగా, వీరితో పాటు ఐదుగురు ఆరాంఘర్ చౌరస్తా వద్ద బస్సు ఎక్కారు. ఇద్దరు డ్రైవర్లతో చిత్తూరుకు బయల్దేరిన బస్సు అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో రెండో డ్రైవర్ బస్సు నడుపుతున్నాడు. బీచుపల్లి దాటిన తరువాత పదవ బెటాలియన్ సమీపంలో బస్సు ఎన్‌హెచ్ 44 రోడ్డు ఎడమ వైపునకు అదుపుతప్పి పడిపోయింది.

## ఈ.ఆర్.ఆర్. క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన డి.ఎస్.పి జగన్నాథ్ రెడ్డి..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో కొనసాగుతున్న ఈ ఆర్ ఆర్ క్రికెట్ టోర్నమెంట్ను బాన్సువాడ డి.ఎస్.పి జగనాథ్ రెడ్డి శనివారం ఉదయం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని, సరదాగా నిర్వాహకులతో కాసేపు గడిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించిముందుకు సాగాలని పిలుపునిచ్చారు. క్రీడా పోటీలు నిర్వాహకులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి కుమారుడు ఏనుగు నిఖిల్ రెడ్డి తోపాటు సీఐ మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులుమాసాని శ్రీనివాస్ రెడ్డి, మాసాని శేఖర్ రెడ్డి, షేక్ అప్రోచ్, కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ సోషల్ మీడియా ఇంచార్జ్ బోయిడి లక్ష్మణ్ ముదిరాజ్ తో పాటు, క్రికెట్ క్రీడాకారులు, క్రీడాభిమానులు, యువకులు, తదితరులు, పాల్గొన్నారు.

## జేసీఐ ఇందూరు అధ్యక్షుడు మనోజ్ కుమార్ ను అభినందించిన సీపీ, డీసీపీ

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

జూనియర్ ఛాంబర్ అఫ్ ఇందూర్ క్లబ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు కాంచిపురం మనోజ్ కుమార్ ను సీపీ కల్మేశ్వర్, డీసీపీ జయరాం రమేష్ అభినందించారు. సీపీ, డీసీపీలను నగరంలోని సీపీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా మనోజ్ కుమార్ కలిశారు. మనోజ్ కుమార్ ను అభినందించారు. రానున్న కాలంలో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.



## నరేందర్ కుటుంబాన్ని పరామర్శించిన ఏనుగు నిఖిల్ రెడ్డి...

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ గ్రామీణ మండలం సోమేశ్వర గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త నరేందర్ తల్లి మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి కుమారుడు ఏనుగు నిఖిల్ రెడ్డి శనివారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి నరేందర్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి, తమ సంతపాన్ని, సానుభూతిని వ్యక్తం చేసి ధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు అప్రోచ్, తృప్తి నాగరాజు, రహీం, తదితరులు, ఉన్నారు.

## రైస్ మిల్ యజమానులు నెలాఖరులోగా తమ లక్ష్యాలను పూర్తి చేయాలి

**టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి**



రైస్ మిల్ యజమానులు ఈ నెల 31 లోగా తమ లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. ఎల్లారెడ్డి, జుక్కల్ నియోజక వర్గాల పరిధిలో శనివారం పలు రైస్ మిల్లులను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ లక్ష్యాలు పూర్తి చేయని మిల్లుల యజమానులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. లక్ష్యాలు పూర్తి చేయని యజమానులపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున బాబు, జిల్లా పౌర సరఫరా సంస్థ మేనేజర్ అభిషేక్ సింగ్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డి ప్రారభం



**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**

నాగులవంచ లో ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డి పోటీలను చింతకాని యస్ఐ రాజేంద్రర్ శనివారం రాత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అంబటి వెంకటేశ్వరరావు, ఆలిష్యం బస్వయ్య, మునుకుంట్ల సుబ్బారావు, కోలేటి నాగేశ్వరావు, కొండా గోపి, చేగువేరా యూత్ సభ్యులు, తదితరులు పాలొగొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం**



మండల పరిధిలోని పేరబోయిన గూడెం గ్రామంలో పేరబోయిన నాగరాజు అనూష కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్. ఈ కార్యక్రమంలో సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్. కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ ఆకుల బుచ్చిబాబు. మండల అధ్యక్షులు తోడుసు లింగయ్య. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యలమ కంటి సోమయ్య. పిఎసిఎస్ వైస్ ప్రెసిడెంట్ యానాల ఇంద్రసేనారెడ్డి. మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు జయమ్మ. గ్రామ శాఖ అధ్యక్షులు గండమల్ల లక్ష్మయ్య. తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహించారు. మహిళలు, పిల్లలు పాల్గొని వారి నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి సుజాత మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అగాయిత్యాలకు వ్యతిరేకంగా పోరాటాలే కాదు పండుగల సందర్భంగా ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు, సదస్సులు నిర్వహించి మహిళను చైతన్యపరిచే విధంగా ఐద్వా కార్యక్రమాలు ఉంటాయన్నారు. అందుకు మహిళలు ఐద్వా మహిళా సంఘానికి మద్దతుగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు అనిత, జిల్లా నాయకులు లావణ్య, రజియా, నగర నాయకులు శ్రీదేవి, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

ఆదివారం,
14-01-2024



# నిర్మల హృదయలో ఘనంగా 63వ వార్షికోత్సవ వేడుకలు

**పిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే**

**జిల్లా సెషన్స్ జడ్జి సునీత కుంచాల**

**అలరించిన చిన్నారుల నృత్యాలు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





పిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని, మన పిల్లలే మన భవిష్యత్తు అని నిజామాబాద్ జిల్లా సెషన్స్ జడ్జి సునిత కుంచాల అన్నారు. జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల నిర్మల హృదయ పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 63వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ జిల్లా సెషన్స్ జడ్జి సునిత కుంచాల, ప్రెసిడెంట్ రెవరెండ్ కే. మార్గరెట్ మేరీ, (సి ఎస్ ఏ), స్పెషల్ గెస్ట్ గా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ జయరాం, హాజరయ్యారు. అదేవిధంగా సెయింట్ ఆన్స్ చర్చ్ నిజామాబాద్ ప్యారిస్ ప్రీస్ట్ రెవరెండ్ ఫాదర్ ఎం. జోసఫ్, పాఠశాల కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ యు. నిర్మల, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సరిత కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి జిల్లా సెషన్స్ జడ్జి సునీత కుంచాల మాట్లాడుతూ పిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని, మన పిల్లలే మన భవిష్యత్తు అని అన్నారు. ఈ పాఠశాల ఆవరణంలోనికి అడుగుపెట్టగానే తన పాఠశాల లోని మరువలేని మధుర క్షణాలు జ్ఞాపకం వచ్చిందని అన్నారు. తనను ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన నిర్మల హృదయ పాఠశాల సిబ్బందికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. నిర్మల హృదయ పాఠశాల ద్వారా ఎంతోమంది విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తును ఇస్తూ ముందుకు వెళ్లడం ఎంతో గర్వ కారణం అని అన్నారు. 63 సంవత్సరాలుగా పాఠశాలను నడుపుతూ ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయికి తీర్చిదిద్ది ఉన్నతమైన స్థానాలలో నిలబెట్టిన ఘనత కూడా పాఠశాలకు ఉందన్నారు. ప్రస్తుత కాలంలో సొసైటీలో చాలా నేరాలు జరుగుతున్నాయని, ఏదైనా సరే మన ఇంటి నుంచి మొదలు పెట్టాలని తాను దృఢంగా నమ్ముతానని అన్నారు. మన ఇంట్లో పిల్లలను ఏ విధంగా పెంచాలి, పెద్దవారిని గౌరవప్రదంగా ఏ విధంగా చూడాలని, ఆడపిల్లలకు మగ పిల్లలు ఏ విధంగా గౌరవము ఇవ్వాలి, మగ పిల్లలకు ఆడపిల్లలు ఏ విధంగా రెస్పెక్ట్ ఇవ్వాలని దానిపై తల్లిదండ్రులు పిల్లల పట్ల ఎంతో శ్రద్ధ చూపించాలని, తల్లిదండ్రులుగా పిల్లలతో మనం ఎంత చనువుగా ఉంటున్నాము, చాలామంది తల్లిదండ్రులు పిల్లలతో అన్ని విషయాలు పంచుకోరని, అలా చేయకపోవడం వల్ల మన పిల్లలు ఇతర వాటిపై ప్రభావితానికి లోనవుతారని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో స్నేహభావం కలిగి ఉండాలని, పిల్లలు స్కూల్ నుంచి ఇంటికి వచ్చిన తర్వాత వారితో తల్లిదండ్రులు కొంత సమయాన్ని గడిపినట్లైతే వారి ఆలోచన విధానం మారుతుందని తెలిపారు. తమ పిల్లల స్నేహితులు ఏ విధంగా ఉన్నారు, వారి ప్రవర్తన ఎలా ఉంది వారికి మనము దిశా నిర్దేశం చేయగలుగుతామా అన్న విషయాల పై దృష్టి సారించాలని సూచించారు. అదేవిధంగా ప్రస్తుత సమాజంలో వార్తాపత్రికల్లో చూసినట్లయితే ప్రతిరోజు అత్యాచారం లేకుండా పేపర్ చూడటం లేదని, అది చిన్నపిల్లల దగ్గర నుంచి పెద్దవాళ్ల వరకు వయసుతో సంబంధం లేకుండా లైంగిక సంబంధాల గురించి వింటున్నామన్నారు. తల్లిదండ్రులుగా మన పిల్లలకి గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి చెప్తున్నామా చెప్పడం లేదని, అలాంటివి పిల్లలతో మాట్లాడితే తప్పు అనే భావన అని చాలా మంది తల్లిదండ్రులకు ఇంకా ఉందన్నారు. ఒక్కసారి తల్లిదండ్రులు ఆలోచించాలని ఆమె తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా తల్లిదండ్రులు పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి చెప్పాలని, అలా చెప్పినప్పుడే వాళ్లను వాళ్ళు కాపాడుకునే అవకాశం ఉంటుందని సూచించారు. అదేవిధంగా మన ఇంట్లో మగపిల్లలు ఆడపిల్లలకి ఏ విధంగా రెస్పెక్ట్ ఇస్తారో బయటికి వెళ్లిన తర్వాత కూడా ఆడపిల్లలకు అదే విధంగా రెస్పెక్ట్ ఇవ్వాలని, తల్లిదండ్రులు పిల్లలకు నేర్పించాలని తెలిపారు. తల్లిదండ్రులు తప్పకుండా తమ పిల్లలకు మంచి చెడు గురించి చెప్పాలని అన్నారు. అంతకుముందు ప్రెసిడెంట్ రెవరెండ్ కే. మార్గరెట్ మేరీ మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి సెల్ ఫోన్ కు దూరంగా ఉంచితే మంచిదని హితవు పలికారు. విద్యార్థులు ఏ రంగంలో నిష్ణాతులో వారిని ఆ రంగంలో రాణించేలా ప్రోత్స హించాలని వారు కోరారు. విద్యార్థులకు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు అవసరమని తెలిపారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీయడమే ఇలాంటి సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం గర్వకారణం అని అన్నారు. పాఠశాలను అద్భుతంగా రన్ చేస్తున్న కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ యు. నిర్మల, ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సరిత ను, వారికి సపోర్ట్ చేస్తున్న తల్లిదండ్రులకు కూడా ప్రత్యేకంగా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే విద్యార్థిని విద్యార్థులు తమ తల్లిదండ్రుల పట్ల పెద్దల పట్ల సత్ప్రవర్తన కలిగి తమకు విద్యాబుద్ధులు చెప్పిన గురువుల పేరు నిలబెట్టాలని అన్నారు.

# తుంగతుర్తి మండలం వెలుగుపల్లి ప్రభుత్వ స్కూల్లో దొంగల బీభత్సం

**కంప్యూటర్ కి అమర్చిన బ్యాటరీలు మాయం**



టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

రోజువారి రీత్యా అటెండర్ స్కూలు శుభ్రం చేస్తూ ఉండగా స్కూల్లోని ఆఫీసు రూమ్ తాళాలు పగలగొట్టి ఉండడంతో భయపడి చుట్టుపక్కల వాళ్ళని తీసుకొచ్చి చూపించగా అందులో అమర్చిన కంప్యూటర్ల బ్యాటరీలను దొంగిలించారు. ఈ సంఘటన తుంగతుర్తి మండలం వెలుగుపల్లి జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ సమాచారం గ్రామ సర్పంచ్ తెలియజేయగా హుటాహుటిన పోలీసులకు సమాచారం అందించారు. తక్షణమే తుంగతుర్తి ఎస్సై సమాచారం అందించారు. వెంటనే పాఠశాలను పరిశించి కేసు నమోదు చేస్తానన్నారు.

# సంక్రాంతి పండుగకు పతంగుల సందడి.

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్




సంక్రాంతి అంటేనే పతంగుల పండుగ. రంగురంగుల గాలిపటాలతో చిన్నారులు సంబరాలు జరుపుకునే పండుగ. నింగికి నిచ్చెన వేసినట్టుగా గాలిపటాలను ఎగరేస్తూ చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ ఆనందంగా జరుపు కునే పండుగ సంక్రాంతి పండుగ. ప్రతి ఏడాదిలాగే ఈ సంవత్సరం కూడా మార్కెట్లో రంగురంగుల పతంగులు సందడి చేస్తున్నాయి. బోధన్ పట్టణంలో గాలిపటాల విక్రేతలు మకర సంక్రాంతి పండుగకు ముందు మార్కెట్‌లలోకి వచ్చిన రంగురంగుల గాలిపటాలను విక్రయించడం ద్వారా ఈ సంవత్సరం మంచి వ్యాపారం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మకర సంక్రాంతికి ముందు, దుకాణాలలో రంగుల గాలిపటాలు, మాంజాలు ఆకర్షిస్తున్నాయి.

# జిల్లా జడ్జికి అయోధ్య శ్రీరామ అక్షింతలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల నివాసంలో విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు ఆమెను కలిసి అయోధ్య శ్రీరామ అక్షింతలను వితరణ చేశారు. ఈ సందర్భంగా వాటి ప్రాధాన్య వివరిస్తూ ఈనెల 22వ తేదీ మందిరం ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో ప్రత్యేక పూజా కార్యక్రమం పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి దత్రిక రమేష్, నగర అధ్యక్షుడు శ్రీనివాస్, కోశాధికారి చంద్రశేఖర్ వర్మ, నాయకులు శ్యామ్, న్యాయవాద పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ గౌడ్, న్యాయవాది ఉదయ్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

**సాంస్కృతిక కార్యక్రమాలు భేష్..**

నిర్మల హృదయ పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 63వ వార్షికోత్సవ కార్యక్రమంలో చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం ముఖ్య అతిథులను పాఠశాల తరఫున మెమెంటో శాలువాలతో సత్కరించారు. అదేవిధంగా విద్యార్థుల విద్యార్థులకు ముఖ్య అతిథిగా చేతుల మీదుగా బహుమతులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో నిర్మల హృదయ పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ యు. నిర్మల, ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సరిత, అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బాపూనగర్‌లో ఇంటిటికి రాముని అక్షింతల పంపిణీ..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



రామజన్మభూమి అయోధ్యలో రామమందిర్ నిర్మాణం పనులు పూర్తి చేసుకొని,రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అధ్వర్యంలో నిర్మించబడుతున్న భవ్య,దివ్య బల రాముడి విగ్రహప్రతిష్ట, ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహించిన పూజాఅక్షింతలు దేశం మొత్తం ఇంటింటికి అందించడమే లక్ష్యంగా అయోధ్య రామ అక్షింతలు వితరణ కార్యక్రమంలో భాగంగా శనివారం ఎడపల్లి మండలంలోని బాపూనగర్ లో కొనసాగుతుంది. ఈమేరకు గ్రామ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అక్షింతలు పంపిణీ చేశారు.ఇంటింటికి తిరుగుతూ అక్షింతలు వితరణ చేశారు.ప్రజలు భక్తిశ్రద్దలతో అక్షింతలను స్వీకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈనెల22న నిర్వహించాల్సిన కార్యక్రమాలు వివరించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ....దాదాపు 500 సంవత్సరాల హిందువుల కల రామ జన్మభూమి అయోధ్యలో రామ మందిర నిర్మాణం పూర్తి చేసుకునిఈ నెల 22న ప్రారంభోత్సవం సందర్భంగా కల నెరవేరుతున్న శుభ సందర్భంగా ప్రజలందరూ పండుగ చేసుకునేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు.అనంతరం డిజేసౌండ్ తో యూత్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేగవత్ సునీత రవి,నితిన్, రాము, అర్జున్, కళ్యాణ్, చింటూ,రమేష్,చంటి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లిలో ముందస్తు సంక్రాంతి సంబరాలు.. పామెన జ్యోతి భీమ్ భరత్



టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:

ముత్యాల ముగ్గుల పోటీలను శంకర్‌పల్లి మండల కేంద్రంలోని రేవతి హై స్కూల్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాల్లో భాగంగా శనివారం నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలకు ముఖ్యఅతిథిగా చేవెళ్ల నియోజక వర్గం ఇన్చార్జి పామెన భీంభరత్ సతీమణి జ్యోతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి దీపా మహాలింగాపురం రూ. 3వేల నగదు, రెండవ బహుమతి భాగ్యలక్ష్మి సింగాపురం కు రూ. 2వేలు, మూడవ బహుమతి రాజేశ్వరి శంకర్‌పల్లి కి రూ. వెయ్యి నగదు అందజేశారు. కార్యక్రమంలో చేవెళ్ల గ్రామ సర్పంచ్ శైలజ రెడ్డి, చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు దేవర సమత వెంకట్ రెడ్డి, నాయకులు ఉదయ్ మోహన్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఇజాస్, అనంత్ రెడ్డి, ప్రశాంత్, శ్రీకాంత్, శంకర్, మహబూబ్ హుస్సేన్, మల్లికార్జున్, మోసిన్, సుధాకర్ రెడ్డి, అస్లాం, షారు, వెంకట్ పాల్గొన్నారు.

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టియు ఎఫ్)**

# హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ గా మాదాసు శ్రీనివాస్ నియామకం..

**నియోజకవర్గంలో ఉన్న ఉద్యమకారులందరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తా...కన్వీనర్ మాదాసు శ్రీనివాస్..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి కొట్లాడిన తెలంగాణ వాదులందరికీ న్యాయం చేకూరాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ నూతనంగా ఎన్నికైన మదాసు శ్రీనివాస్ అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా, హుస్నాబాద్ నియోజకవర్గం, కోహెడ మండల వెంకటేశ్వర పల్లె గ్రామానికి చెందిన మాదాసు శ్రీనివాస్ ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టి యు ఎఫ్) హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ గా నియమిస్తూ ఉద్యమకారుల రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కోఆర్డినేటర్ గోవిందు వెంకటేశం నేత చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో సొంత ప్రయోజనాలను పక్కనపెట్టి రాష్ట్ర సాధన కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలని ఆయన అన్నారు నా మీద నమ్మకంతో నా నియామకానికి సహకరించిన రాష్ట్ర ఛైర్మెన్ చీమ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, కోఆర్డినేటర్ గోవిందు, వెంకటేశం, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కుమారస్వామి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉన్న ఉద్యమకారుల అందరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తానని అని అన్నారు...

# ఎమ్మెల్యే నివాసంలో అయ్యప్ప మహా పడి పూజ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాదు నగరంలోని మార్వడి గల్లీ లోని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ నివాసంలో వైభావంగా మహాపడి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు శ్రీ రాజశేఖర్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, కన్నె స్వామి ధన్ పాల్ వినయ్ కుమార్, ధన్ పాల్ ప్రణయ్ కుమార్, ఉదయ్ కుమార్, నగర ప్రజలు ఈ పూజ కార్యక్రమంలో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.

# కీళ్ల వ్యాధి బాధితుడికి ఎల్ ఓసి అందజేసిన ఎంపీ వద్దిరాజు

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం



కీళ్ల వ్యాధి కారణంగా తొంటి ఎముకల ఆపరేషన్ కోసం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న బాధితుడికి రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర శనివారం ఖమ్మంలో ఎల్ ఓసి లేఖను అందజేశారు. నగర శివారు ధంసలాపురం కొత్త కాలనీకి చెందిన రవీంద్ర బాబు ఆర్థ్రైటిస్ వ్యాధి కారణంగా తొంటి ఎముకలు దెబ్బతిని సక్రమంగా నడవ లేని, కూర్చోలేని స్థితికి వచ్చాడు. హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రి వైద్యులు బాధితుడికి పరీక్షలు నిర్వహించి.. ఆపరేషన్ అవసరమని సూచించారు. నిరుపేద కుటుంబానికి చెందిన రవీంద్ర బాబు ఎంపీ రవిచంద్ర ను ఆశ్రయించగా.. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎల్ ఓసి కొరకు లేఖ రాశారు. ఆయన సిఫారసు మేరకు ప్రభుత్వం రూ. 1 లక్ష మంజూరు చేస్తూ.. ఎల్వోసి జారీ చేసింది. ఈ మేరకు ఆ లేఖను ఎంపీ రవిచంద్ర బాధితుడికి అందజేశారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
14-01-2024
6

## క్రీడల్లో గెలుపోటములు సహజమే

**మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సభావత్ రాజు నాయక్**

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:



శంకర్‌పల్లి మండలం మోకిల గ్రామ క్రీడా ప్రాంగణ పరిధిలో శనివారం ఆర్ఎన్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన చేవెళ్ల నియోజకవర్గ (పురుషుల ) వాలీబాల్ పోటీలు శనివారంతో ముగిశాయి. మోకిల తాండ, మొయినాబాద్ మండలం అజీజ్ నగర్ గ్రామ మధ్య హెూరా హెూరీగా సాగాయి. పురుషుల విభాగంలో ప్రథమ స్థానంలో అజిత్ నగర్ జట్టు, ద్వితీయస్థానంలో మోకిలా తాండ జట్టు, నిలిచి గెలుపొందాయి. ప్రథమ స్థానం గెలిచిన అజిత్ నగర్ జట్టు కు 25వేల ప్రైజ్ మనీ మరియు ట్రోఫీ అలాగే ద్వితీయ నిలిచిన జట్టుకు 15000 ప్రైజ్ మనీ మరియు రన్నర్ ట్రోఫీని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సభావత్ రాజ్ నాయక్ స్పాన్సర్ చేసిన గోపాల్ నాయక్ తో ఇరుజట్లకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపోటములు సహజమేనని .. క్రీడాలో మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ఆయన అన్నారు. యువత గ్రామస్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆయన యువకులకు సూచించారు.అలాగే ముందుండి టోర్నమెంట్ నిర్వహించిన గ్రామ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు స్టేట్ అవార్డు గ్రహీత ఆశీర్వాదం, రాకేష్ నాయక్,గోపాల్ నాయక్ లను అభినందించారు. కార్యక్రమంలో రాకేష్ నాయక్ హనుమంతు జమ్మల, శంకర్, హనుమంతు మహేందర్, నామ్య పాల్గొన్నారు.

# 2 కేజీల గంజాయి పాకెట్స్ పట్టివేత..

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం




పెట్రోలింగ్ ఉన్న ఖానాపురం పోలీస్ సిబ్బంది వాహన తనికిలో భాగంగా ఖమ్మం శ్రీ శ్రీ సర్కిల్ వద్ద వాహన తనిఖీ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు నంబర్ లేని మోటార్ సైకిల్ (హెూండా షైన్ ) పై వస్తుండగా అనుమానం పై వారిని అపగా ముగ్గురు వ్యక్తులలో ఒక వ్యక్తి పారిపోయినాడు మిగతా ఇద్దరు దొరికినారు అట్టి మోటరు సైకిల్ పరిశీలించగా దానికి ముందు వెనుక నెంబర్ లేదు. మోటార్ సైకిల్ పైన ఒక లగేజి బ్యాగులో రెండు ప్లాస్టిక్ కవర్లు ఉండగా వాటిని పరిశీలించగా సుమారు 2 కేజీల బరువు గల రెండు గంజాయిపాకెట్స్ ఉన్నవి వెంటనే ఎస్ ఐ ఇద్దరు ఎంచులను పిలిపించి వారి సమక్రమంలో విచారించగా వారి పేర్లు 1) సయ్యద్ మౌలానా ఏ అఫ్రోజ్, 19సం, ఏసీ మెకానిక్, నివాసం ఖమ్మం. రెండవ వ్యక్తి మైనర్ బాలుడు వారు మరియు పారిపోయిన వ్యక్తి ఖాసీం, వయసు 21స నివాసం ఖమ్మం, గత మూడు రోజుల క్రితం సయ్యద్ మౌలానా ఏ అఫ్రోజ్ మరియు పారిపోయిన ఖాసీం ఇద్దరు ఇట్టి మోటారు సైకిల్ పై ఇట్టి గంజాయిని ఒరిస్సా లోని చిత్రకూట్ ఏరియాలో తీసుకొని వచ్చి అట్టి గంజాయిని ఖమ్మం పరిసర ప్రాంతాలలో అమ్ముకొని డబ్బు సంపాదించాలని ఈ రోజు ఉదయం ఈ ఇద్దరు అట్టి గంజాయి ప్యాకేట్లు తీసుకొని మోటార్ సైకిల్ పై పోతు దొరికినారు. అదేవిధంగా గతంలో సయ్యద్ మౌలానా ఏ అఫ్రోజ్ యిట్టి మోటార్ సైకిల్‌ను మహబూబాబాద్లో దొంగతనం చేసినాను అని మైనర్ బాలుడు ఖమ్మం 1 టౌన్ ఏరియాలో స్కూటీ ని దొంగతనము చేసినాడు. ఖాసీం తో కల్పి ఇరురువు (5) రోజుల క్రితం ఖానాపురం హవేలీ పీస్ పరిధిలో ఉదయం వృధురాలు మేడలో మూడు తులాలు బంగారు గోలుసు (చైన్ స్నాచింగ్) చేసినాము అని ఒప్పుకొన్నారు. ఇట్టి దొంగిలించిన బంగారు గొలుసును చిట్టి విజయేంద్ర అనే నేరస్తుని ద్వారా ముత్తూట్ ఫైనాన్స్ మరిపేడ లో తాకట్టు పెట్టినట్లు చెప్పినారు. వీరు దొంగిలించిన రెండు మోటారు సైకిళ్ళతో పాటు కుదవపెట్టిన రసీదు (బంగారు గోలుసు), రెండు కిలోల గంజాయిని స్వాధీన పరుచుకొని కేసును ఖానాపురం హవేలీ పోలీస్ వారు దర్యాప్తు చేస్తున్నారు. ఇట్టి కేసును ఛేదించడంలో టాస్క్ పోర్స్ ఖమ్మం వారు ప్రధాన పాత్ర పోషించినారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ

**బహుమతులు ప్రధానం చేసిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్**

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి





తుంగతుర్తి మండలంలోని జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆర్యవైశ్య సంఘ ఆధ్వర్యంలో శనివారం నాడు సంక్రాంతి పండగ ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ చేతుల మీదుగా మొదటి బహుమతి 10116/- ద్వితీయ బహుమతి మాదురి, కి 516/-తృతీయ బహుమతి 316/- బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు సంక్రాంతి పర్వదినం సందర్భంగా ముగ్గుల పోటీలను విద్యార్థులకు ఉత్సాహమును పట్టుదలను కలిగిస్తా యని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నప్పుడే విద్యలో రాణిస్తారని మంచిగా చదువుకొని విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను సాధించాలన్నారు. సమాజ సేవలో ఆర్యవైశ్యులు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ వారి సొంత డబ్బుతో పేదవారికి సహాయం అందిస్తూ వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోవర్ధన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ ఆర్యవైశ్య సంఘ మాజీ అధ్యక్షులు ఈగ లక్ష్మయ్య మండల ఆర్యవైశ్య అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్, జడ్పిహెచ్ఎస్ హెచ్ఎం. యాకయ్య, భాస్కర్, పిఈటి. సుభాషిని, ప్రధాన కార్యదర్శి ఈగ నాగన్న, తల్లాడ శ్రీను, వెంకన్న, మండల ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు సూర్యకళ పోలవరపు సంతోష్. రాజేంద్రప్రసాద్ ఓరుగంటి సుభాష్.

## నూతనకల్ ప్రైమరి అగ్రికల్చర్ క్రెడిట్ సొసైటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నాగం జయసుధ సుధాకర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

కంకటి వెంకటేశ్వర్లు అలియాస్ కనుకటి వెంకన్న అవినీతి అక్రమాలకు పాల్పడినందున డిస్ట్రిక్ట్ కోఆపరేట్ ఆఫీసర్ సూర్యపేట నుండి అనేక పర్యాయాలు నోటీసులు జారీ చేసిన సక్రమమైనటువంటి సమాధానాలు చెప్పనందువలన అవినీతికి పాల్పడిన 5 లక్షల రూపాయలను 18% శాతం వడ్డీతోపాటు కట్టాల్సి ఉండగా మొత్తం రూపాయలు 7 లక్షల 75 వేల రూపాయలు కట్టనందువలన చైర్మన్ పదవి నుండి తొలగించడం జరిగినది ఈరోజు అనగా 12/01/2024 నుండి వైస్ చైర్మన్ "నాగం జయసుధ సుధాకర్ రెడ్డికి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించమని డిస్టిక్ కోఅపరేట్ ఆఫీసర్ ఆదేశాల జారీ చేయడం జరిగింది

## సంక్రాంతి సందర్భంగా 30వ డివిజన్లో ముగ్గుల పోటీలు

**ముఖ్యఅతిథిలు గా తుమ్మల యుగంధర్ , సిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ జావీద్**

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం



నగరంలో పంపింగ్ వెల్ రోడ్డు నందు 30వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్వపల్లి శివకుమార్, స్వాతి ల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళల కోసం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా తుమ్మల యుగంధర్ , సిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ జావీద్ లు పాల్గొని పోటీలో గెలిచిన వారికి బహుమతులు ప్రధానోత్సవం చేశారు. అనంతరం అతిథులను శాలవలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమర్తపు మురళి , నగర గ్రంధాలయ చైర్మన్ ఆశ్రీఫ్ , కొప్పెర సరిత , లకావత్తు సైదులు , ఉస్మాన్ , కీత శీను , కమలా , వేణు , అర్వపల్లి అశోక్ , సాయి , చల్లా శీను తదితరులు పాల్గొన్నారు .

## కాసిపేట స్వామికీ ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:



యూట్యూబ్ రంగంలో షార్ట్ ఫిలిమ్స్ నిర్మిస్తూ, నటిస్తూ తనదైన శైలిలో నటన ప్రతిభను చూపెట్టిన మందమర్రి పట్టణానికి చెందిన కాసిపేట స్వామికి ఎస్ఎస్ కర్చలర్ అండ్ స్వచ్ఛంద సేవా సొసైటీ వారు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సేవ సొసైటీ సభ్యులు మాట్లాడుతూ, కళా రంగంలో విశేషమైన సేవలు అందిస్తూ, మంచిర్యాల జిల్లాలో మంచి పేరు ప్రతిష్టలు సాధించుకున్నందుకు కాసిపేట స్వామిని గుర్తించి ప్రోత్సహించాలని సరుద్దేశంతో సన్మానం చేయడం జరిగిందని అన్నారు. కాసిపేట స్వామి ఈ సన్మానాన్ని స్వీకరించినందుకు తాము ఎంతగానో సంతోషిస్తున్నామని, ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలని, ఉన్నత శిఖరాలు అవరోదించాలని మనసుపూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా కాసిపేట స్వామి మాట్లాడుతూ, తన ప్రతిభను గుర్తించి సన్మానించిన ఎస్ఎస్ కర్చలర్ అండ్ స్వచ్ఛంద సేవా సొసైటీ వారికి ధన్యవాదాలు తెలిపారు.

## జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు..



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

జిల్లా ప్రజలకు భోగి సంక్రాంతి పండుగలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ శుభాకాంక్షలు తెలిపారు. రైతుల పండించే ధాన్యం ఇంటికి వచ్చే శుభవేళ జరుపుకునే పండుగ సంక్రాంతి అని మన దేశం వ్యవసాయ ఆధారిత ప్రాంతం కావడం గొప్ప అదృష్టం అన్నారు. రైతాంగ కుటుంబాలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలియజేశారు.

## పొంగులేటి విజయ ప్రస్థాన పత్యేక వీడియోను ఆవిష్కరించిన దయాకర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం



రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రాజకీయ ప్రస్థానంపై రైట్ చాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ ' శీనన్న శపథం' శీర్షికతో రూపొందించిన ప్రత్యేక వీడియోను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఆవిష్కరించారు. దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. నిత్యం జనం మధ్య ఉండే పొంగులేటిపై కొన్నేళ్లుగా జరిగిన రాజకీయ కుట్రలు, కుట్రలు అధిగమించి రాష్ట్ర మంత్రిగా ఎదిగిన తీరును మెండెం కిరణ్ కుమార్ చక్కగా విశ్లేషించి చూపారని అభినందించారు. శీనన్నను అభిమానించే ప్రతి ఒక్కరూ మెచ్చేలా ఈ వీడియో ఉందన్నారు.

## 'ప్రజాపాలన'లో పాత్రికేయులు భాగస్వాములు కావాలి

**పత్రికా వ్యవస్థ ద్వారా సమాజాభివృద్ధికి పాటుపడాలి**

**క్యాలెండర్ ఆవిష్కర్ణ లో రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల**



టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

పాత్రికేయులు 'ప్రజాపాలన'లో భాగస్వామ్యులై పత్రికా వ్యవస్థ ద్వారా సమాజాభివృద్ధికి పాటుపడాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. ఖమ్మం నగరంలోని శనివారం మంత్రి తన క్యాంపు కార్యాలయంలో "ప్రజాదర్బార్ తెలుగు దినపత్రిక" క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ గతంలో పత్రికా వ్యవస్థకు నేటి వార్త ప్రపంచానికి గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపారు. నాడు ఇంటికి వచ్చే పత్రిక ద్వారానే దైనందని సమాచారాన్ని తెలుసుకునే వారమని, నేడు అలాంటి పరిస్థితి లేకుండా పోయిందని పేర్కొన్నారు. యావత్ ప్రపంచం గ్రామంగా మారిపోయిన ఈ రోజుల్లో.. చేతిలో ఇమిడి ఉన్న సెల్ ఫోన్ ద్వారా అనేక కబుర్లను నిమిషాల వ్యాధిలోని తెలుసుకోగలుగుతున్నామని గుర్తు చేశారు. ఈ క్రమంలో పత్రికా వ్యవస్థలోను సమూలమైన మార్పులు తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. పత్రికలు తెరచి చూసే సమయం లేని ఈ రోజుల్లో డిజిటల్ వ్యవస్థ అవసరం ఉందని ఈ దిశగా పత్రికారంగం అడుగులు వేయాలని పేర్కొన్నారు. టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ.. ప్రజాక్షేత్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను అధికారులు పాలకుల దృష్టికి తీసుకురావడంలో పత్రికలు ఎంతో కాలంగా చాలా కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. సమాజంలో నిరంతరాయంగా పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. అనంతరం 'ప్రజాదర్బార్' దినపత్రిక ఖమ్మం జిల్లా బ్యూరో దరిపల్లి ప్రసాద్, స్టాఫ్ రిపోర్టర్ కొరకొప్పుల రాంబాబు, క్యాలెండర్ ను మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, టీఎస్ చక్రవర్తి, జాతీయ కార్యవర్గ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, టెంజూ జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా సహాయ కార్యదర్శి షేక్ జానీపాషా, జిల్లా నాయకులు అడపాల నాగేందర్, రామిశెట్టి విజేత, కాపర్తి నరేంద్ర, మహిళా ప్రతినిధి వంగూరి ఈశ్వరి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, టౌన్ ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరావు, బిక్కి గోపి, ఎలక్ట్రానిక్ మీడియా టౌన్ అధ్యక్షులు యలమంద జగదీష్, సాయి కుమార్, సాయి కార్తీక్, ఉత్కంఠం శ్రీను, మంద మోహన్, ముత్యాల కోటేశ్వరావు, పొన్నెబోయిన పానకాలరావు, ఉపేందర్, పప్పుల వేణుగోపాల్, జీవన్ రెడ్డి, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, జక్కుల వెంకటరమణ, నరేష్, వెంకటేష్, మురళి, నల్లమోతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
14-01-2024


## నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం వర్ధన్నపేట అధ్యక్షుడిగా రవీందర్

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం వర్ధన్నపేట అధ్యక్షుడిగా కొత్తపల్లి రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అడహక్ కమిటీ అధ్యక్షుడు ఎల్.సంతోష్ తెలిపారు. శనివారం వర్ధన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా నూతన కమిటీని ఎన్నికల అధికారులు ఎర్ర శ్రీనివాస్, వెంకట్రావుల సమక్షంలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సమితి పరిధిలోని పర్వతగిరి, రాయపర్తి, వర్ధన్నపేట మండలాల 4వ తరగతి ఉద్యోగులు పాల్గొని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వర్ధన్నపేట సమితి అధ్యక్షుడిగా కొత్తపల్లి రవీందర్, అసోసియేట్ అధ్యక్షులుగా ఎండి జావేద్, ఉపాధ్యక్షుడిగా కంచర్ల ప్రభుదాస్, ప్రధాన కార్యదర్శిగా మునుగుంట్ల వెంకటేశ్వర్లు, కోశాధికారిగా ఫైండ్ల రాజు, సహాయ కార్యదర్శిగా బోలే షావలి, కో ఆప్షన్ సభ్యులుగా జి.సుమన్, శోభ, మహిళా విభాగం సమితి అధ్యక్షురాలుగా అరుణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు మహబూబాలీ, జిల్లా కమిటీ కోశాధికారి ఏ.కుమార స్వామి, రహమత్ బాయ్, పాల్గొన్నారు. ఈ సమావేశంలో సంఘ సభ్యులు చంద్రకళ, సుమలత, గౌసియా బేగం, పి.స్వప్న, రాహిల్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా నైపుణ్యాలు వెలికి తీసేందుకే గ్రామీణ క్రీడలు

అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బొక్కల ఆరోగ్యం

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



గ్రామీణ ప్రాంతంలోని యువతీ యువకులలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి గ్రామీణ క్రీడలు నిర్వహించడం జరుగుతున్నదని అంబేద్కర్ యువజన సంఘం మదనాపురం అధ్యక్షులు బొక్కల ఆరోగ్యం తెలియజేశారు. శనివారం మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం, మదనపురం గ్రామంలో కీర్తిశేషులు లింగాల పద్మ వెంకటరెడ్డి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న గ్రామీణ జిల్లా స్థాయి క్రీడలు రెండవ రోజు కూడా ఉత్సాహంగా కొనసాగాయి. మహబూబాబాద్ జిల్లాలోని వివిధ ప్రాంతాల యువకులు కబడ్డీ, క్రికెట్, వాలీబాల్, చెస్, క్యారం బోర్డు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. శనివారం జరిగిన ఈ క్రీడలను లింగాల సుధీర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ లింగాల రణధీర్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు లింగాల యాదవ రెడ్డి లు ప్రారంభించి, యువతను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత యువత వివిధ క్రీడల్లో రాణించి గ్రామానికి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో గోడ వాల్య, మాలతి, మోహన్, గోడ బాలాజీతో పాటు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కర్ణాకర్, కృష్ణ, మహేందర్, రాజు, స్వామి, వెంకటేష్, విష్ణు, సాయి, నరేష్ తదితరులు పాల్గొన్నారు

## నెహ్రూ యువజన కేంద్రం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:




నెహ్రూ యువజన కేంద్రం వరంగల్ వారి ఆధ్వర్యంలో శనివారం జాతీయ యువజన వారోత్సవాలలో భాగంగా జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ ఆదేశాల మేరకు వరంగల్ బ్లాక్ లో శ్రీ సాయి గణేష్ యువజన సంఘం, బ్రిలియంట్ హై స్కూల్ ఎస్ఆర్ఆర్ తోటలో నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్ రాయబారపు విజయ్ ఆధ్వర్యంలో సాంస్కృతిక దినోత్సవంలో బాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు తోకల ప్రభాకర్ రెడ్డి, రాజు, గొల్లపోయిన మధు, రాసమల్ల కుమారస్వామి, రాసమల్ల రాజు, దాసు శ్రీకాంత్, కట్టయ్యాకయ్య, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ముగ్గులు వేసి, వారి ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పోటీల ద్వారా వివేకానంద స్ఫూర్తితో జాతీయ యువ దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగిందని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతి పబ్బా అక్షిత, ద్వితీయ బహుమతి దాసి శ్రీలత గెలుపొందగా, బహుమతులు ప్రదానం చేసి అభినందించారు.

## భువనగిరి మున్సిపాలిటీ అవిశ్వాసంపై

# స్టేను నిరాకరించిన హైకోర్టు

**చైర్మన్, చైర్మన్ అవిశ్వాసం ఈనెల 23 నే..?**

**ప్రధాన పోటీ కౌన్సిలర్ తంగళ్ళపల్లి శ్రీ వాణి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్ మధ్యనే**

**కీలకం కానున్న ఇద్దరు స్వతంత్ర కౌన్సిలర్లు**

**భువనగిరి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను ఎమ్మెల్యే కుంభం దక్కించుకునేనా?**

**బిఆర్ఎస్ వశమయ్యేనా..??**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి





యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి మున్సిపాలిటీలో నాలుగు సంవత్సరాలుగా బిఆర్ఎస్ చైర్మన్ ఆంజనేయులు వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య లపై అధికార ప్రతిపక్ష 19 మంది కౌన్సిలర్లు గతంలో జిల్లా కలెక్టర్ ప్రమీల సత్పతి కి అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టమని దరఖాస్తు ఇచ్చిన విషయం తెలిసింది. కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఆగిపోయిన విషయం కూడా పాఠకులకు విదితమే. గత మూడు నాలుగు నెలలుగా చోటుచేసుకున్న రాజకీయ పరిణామాల కారణంగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో డి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి పైళ్ళ శేఖర్ రెడ్డి ఓటమి పాలు కావడం, అతని స్థానంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి మెజార్టీతో గెలవడంతో నియోజకవర్గంలోని రాజకీయాల్లో పెను మార్పులు చోటు చేసుకుంటున్నాయి. నాడు టిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని 30 మున్సిపల్ చైర్మన్ వైస్ ఛైర్మన్ ల పై తెలంగాణ హైకోర్టులో హైకోర్టులో దాఖలైన రిట్ పిటిషన్లను ఇటీవల కొట్టి వేయడంతో, భువనగిరి మున్సిపల్ 31 మంది అధికార విపక్షాలకు చెందిన కౌన్సిలర్లు, జిల్లా కలెక్టర్కు ఫార్మేట్లో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టమని ఇటీవల దరఖాస్తు చేసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ప్రస్తుత చైర్మన్ వైస్ చైర్మన్లు స్టే విధించాలంటూ తెలంగాణ హైకోర్టుకు ఆశ్రయించగా శుక్రవారం వారి రిట్ పిటిషన్ లను విచారించిన అత్యున్నత న్యాయస్థానం స్టే ఇవ్వటానికి నిరాకరించడం తో ఈనెల 23న చైర్మన్ వైస్ చైన్ వాళ్ళ పై అవిశ్వాస తీర్మానానికి మార్గం సుగుమమైంది. ఇలా ఉండగా భవాని రిమోన్స్ పార్టీకి ఘనమైన చరిత్ర ఉంది. హైదరాబాద్ కు కూత పెట్టు దూరంలో ఉన్న భువనగిరి నియోజకవర్గ కేంద్రంలో భువనగిరి మున్సిపాలిటీ ఉండటం విశేషం. ప్రతిసారి జరిగే అసెంబ్లీ, మున్సిపల్ ఎన్నికల్లో బహుముఖ రాజకీయాలు చోటు చేసుకుంటున్న విషయం కూడా నియోజకవర్గ, మున్సిపాలిటీ లో ఉన్న ప్రజలకు తెలిసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొలి రోజుల్లో తెలుగు దేశం అభ్యర్థి పెంట నరసింహ మున్సి పల్ చైర్మన్ గా తన పదవి కాలాన్ని ముగించుకున్నారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దోనకొం డ వరిత ( ఎస్సీ మహిళా ) అభ్యర్థిగా విజయం సాధించి మున్సిపల్ చైర్మన్గా కొనసాగారు. కొన్ని అనివార్య రాజకీయాలు చోటు చేసుకోవడంతో ఆమెను దింపి కౌన్సిలర్ బర్రె జహంగీర్ ను చైర్ పర్సన్గా కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది, ఆయన తదుపరి పదవి కాలాన్ని పూర్తి చేసుకున్నారు. తదనంతరం 2014 లో ఎన్నికల్లో నెలకొన్న వర్గ విభేదాల కారణంగా కాంగ్రెస్ పార్టీ కేవలం 7 కౌన్సిలర్లను గెలుచుకోక భారతీయ జనతా పార్టీ 8 స్థానాలు, తెలుగుదేశం పార్టీ ఏడు స్థానాలు స్వతంత్రులు ఆరు స్థానాలు సిపిఐ ఎం పార్టీ ఒక కౌన్సిలర్ స్థానానికి గెల్చుకుంది. పరిస్థితులలో అప్పటి తెలుగు దేశం పార్టీ భారతీయ జనతా పార్టీ కలయికతో చైర్మన్ పదవి రెండున్నర సంవత్సరాలు, తెలుగు దేశం పార్టీ టిఆర్ఎస్ పార్టీక గా అవతరించిన అనంతరం సుర్వి లావణ్య రెండో నెల సంవత్సరాలు, నువ్వుల ప్రసన్న రెండున్నర సంవత్సరాలు వారి వారి పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్నారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న రాయగిరిని మున్సిపాలిటీ పరిధిలో కల్పివేయడంతో జరిగిన ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు టిఆర్ఎస్ పార్టీ గెలుచుకోవడంతో అంజయ్య, చింతకిష్టయ్యలకు మాజీ ఎమ్మెల్యే పళ్ళ శేఖర్ రెడ్డి చైర్మన్ వైస్ చైర్మన్ పదవులను కట్టబెట్టారు. వీరి పదవి కాలం నాలుగు సంవత్సరాలు ముగియడంతో కాంగ్రెస్ పార్టీ దాని మిత్రపక్షాలు వీరు ఇరువురిపై తీర్మానాన్ని ప్రవేశపెట్టాన్ని పెట్టమని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్కు ఇటీవల నోటీసు ఇచ్చిన విషయం తెలిసింది. కాంగ్రెస్ పార్టీకి 11 మంది కౌన్సిల్ స్థానాలలో గెలుపొందగా, టిఆర్ఎస్ పార్టీ 15 కౌన్సిల్ స్థలాలలో విజయం సాధించింది. అదేవిధంగా భారతీ య జనతా పార్టీ ఏడుగురు కౌన్సిల్ స్థానాలు, స్వతంత్రులు,2 స్థానాలలో విజయం సాధించారు. టిఆర్ఎస్ పాలనలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 11 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లలో ఇద్దరు కౌన్సిలర్లు టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకోగా, భారతీయ జనతా పార్టీ గెలుచుకున్న ఏడు స్థానాలలో ఒకరు అప్పట్లో టిఆర్ఎస్ పార్టీ కండువాను కప్పుకున్నారు. కాగా స్వతంత్ర అభ్యర్థులుగా ఇద్దరు గెలుపొందారు కూడా టిఆర్ ఎస్ పార్టీ కండువా కప్పుకున్న వారిలోనే ఉన్నారు. అయిన ప్పటికీ ఆయా రాజకీయ పార్టీలు విప్పు జారీ చేస్తే పార్టీ గుర్తుపై గెలిచిన అభ్యర్థులు వారి పార్టీ అభ్యర్థులను వారి అధిష్టానం సూచించిన వారికే ఓటు వేయాల్సి ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ, జనతా పార్టీ లు విశ్వాస తీర్మానం సందర్భంగా విప్ జారీ చేస్తే టిఆర్ఎస్ కండువా కప్పుకున్న సభ్యులు తమ మదర్ పార్టీ గుర్తుపై గెలిచిన పార్టీకే ఓటు వేయాల్సి ఉంది. అదేవిధంగా భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కోఆప్షన్ సభ్యులు గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికే ఓటు వేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలో అవిశ్వాస తీర్మానం అనంతరం చైర్మన్ వైస్ చైర్మన్ అభ్యర్థుల ఎంపిక ఇద్దరు స్వతంత్ర అభ్యర్థుల ఓట్లు కీలకం కానున్నాయి. ఈ క్రమంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఓటమిపాలైన బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి కౌన్సిలర్లను దక్కించుకొని అవిశ్వాస తీర్మానంలో నెగ్గుతారా, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కుమ్మం అనిల్ కుమార్ రెడ్డి తన రాజకీయ చతురతతో తమ పార్టీ కౌన్సిలర్లలో ఒకరికి చైర్మన్ పదవి, ఒకవేళ బిజెపి అలియన్స్ అయితే ఆ పార్టీ కౌన్సిలర్ కు వైస్ చైర్మన్ పదవి కట్టబెట్టి విజయం సాధిస్తారా, టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు క్రాస్ ఓటింగ్ ఫలితంగా చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు విజయం సాధించి చరిత్ర సృష్టిస్తార వేచి చూడాల్సిందే.

## 5 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు

(మొదటి పేజీ తరువాయి)..



అనుత్పాదక వ్యయం జరిగిందని సమీక్షా సమావేశంలో బహిర్గతమైందని మం త్రి మీడియా ప్రతినిధులకు వివరించారు. దానికి పర్యావసానంగా ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నీటిపారుదల ప్రాజెక్టుల కింద కొత్త ఆయకట్టును పెంచడంపైనే దృష్టి సారించిందని వివరించారు. ఈ ఏడాది డిసెంబర్ (2024) డిసెంబర్ నాటికి 4.5 లక్షల ఎకరాల నుంచి 5 లక్షల ఎకరాల వర కూ కొత్త ఆయకట్టును సృష్టించడం తమ లక్ష్మని ఆయన నొక్కిచెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో సాగునీరు, తాగునీటి కొరత సమస్యలు ఉత్పన్నమయ్యాయని, ఈ సమస్యను అధిగమించడానికి క ర్ణాటక రాష్ట్రం నుంచి 10 టిఎంసీల నీటిని తీసుకోవాలనుకొంటున్నామని, అందుకు తగినట్లుగా ము ఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఒక ప్రతినిధి బృందంగా బెంగుళూరుకు వెళ్ళి ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతామని, 10 టిఎంసీల నీటిని తెలంగాణకు విడుదల చేయాలని కోరుతామని చెప్పా రు. వేసవిలో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అన్ని నీటి చెరువులను పూడికతీసి, జంగిల్ క్లియర్ చేసే పనులు చేపడతామని మంత్రి ఉత్తమ్ చెప్పారు. మేడిగడ్డ బ్యారేజి కుప్పకూలిన ఘటనపై విజిలెన్స్ విభాగం దర్యాప్తు చేస్తోందని, విజిలెన్స్ నివేదికల ను ఆధారంగా చేసుకొని బాధ్యులపై తగిన చర్య లు తీసుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చెప్పారు. అంతేగాక కాళేశ్వరం ప్రాజెక్టుపై న్యాయవిచారణకు సిట్టింగ్ జడ్జిని నియమించాలని కోరు తూ తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒక లేఖను కూడా రాశారని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్ర నీటి హక్కులను కాపాడేందుకు తమ ప్రభుత్వం నిబద్ధతతో ఉందని అన్నా రు. పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు జాతీయ ప్రాజెక్టు హెూదా కల్పించాలని కోరు తూ ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వం లో ఒక ప్రతినిధి బృందంగా వెళ్ళి కేంద్ర జల్‌శక్తి శాఖామంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కలిశామని, ఆ సమావేశంలో కేంద్రమంత్రి మాట్లాడుతూ జాతీయ ప్రాజెక్టు హెూదాను కల్పించడానికి తమవద్ద నిర్ధిష్టమైన పథకం ఏదీ లేదని స్పష్టంచేశారని, అయినప్పటికీ అందుకు సరిసమానమైన నిధులను మంజూ రు చేస్తామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారని మంత్రి ఉత్తమ్ కుమార్ వివరించారు.

## ఆటో డ్రైవర్లకు జీవనభృతి ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)..

ఆటో కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని వారి సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తి పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తామని తెలిపారు.ఆటో డ్రైవర్స్ నిత్యం బిజీ ఉంటు వారు ఆరోగ్యంపైదృష్టి పెట్టడం లేదన్నారు. వారి మానసికొల్లాసం కొరకు ఈ ఆటలు ఎంతోదోహద పడతాయన్నారు. మీ పిల్లల చదువు లు, మీ ఆరోగ్యం కు నేను అండగా ఉంటానన్నారు. మీరు మంచి అలవాట్లు ఆలవర్చు కోవడం మంచి పరిణామమన్నారు. సిద్దిపేట స్పోర్ట్ హబ్ గా మారిందని, అన్ని ఆటలు మన సిద్దిపేట లో ఏర్పాటు చేసుకుంటున్నామని తెలిపారు.

## నేటి నుంచి రాహుల్ భారత్ జోడో న్యాయ్ యాత్ర

(మొదటి పేజీ తరువాయి)..

తిరిగి నెలకొల్పడం తమ యాత్ర లక్షమని పార్టీ తెలియజేసింది. ఇది ఎన్నికల యాత్ర కాదని, ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలలో తమ పేలవ ప్రదర్శన దరిమిలా తమ భవిష్యత్తు మెరుగుదలను కోరుతున్నామని పార్టీ స్పష్టం చేసింది. ఈ నెల 22 నాటి రామ మందిరం ప్రతిష్ఠాపనపై బిజెపి దృష్టి కేంద్రీకరిస్తుండడంతో ఈ యాత్ర ద్వారా జీవనోపాధి అంశాలను ప్రధానంగా ప్రస్తావించాలని కాంగ్రెస్ కోరుకుంటున్నది.

### మోడీ ప్రభుత్వ 10 ఏళ్ల 'అన్యాయ్ కాల్'పై యాత్ర

భారత్ జోడో న్యాయ్ యాత్ర సైద్ధాంతిక యాత్ర అని, ఎన్నికల్లో వోట్ల సముపార్జన కోసం కాదని కాంగ్రెస్ స్పష్టం చేసింది. నరేంద్ర మోడీ ప్రభుత్వ పది సంవత్సరాల 'అన్యాయ్ కాల్'కు వ్యతిరేకంగా యాత్ర చేపడుతున్నామని పార్టీ తెలిపింది. ఆర్థిక అసమానతలు, రాజకీయ నియంతృత్వాన్ని విశ్వసించే సిద్ధాంతమే ఇప్పుడు దేశం ముందు ఉన్న అతిపెద్ద సవాల్ అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ అన్నారు. రమేష్ ఇంఫాల్‌లో విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ, ప్రధాని 'అమృత్ కాల్' గురించి బంగారు కలలు కంటున్నారని, కానీ గడచిన పది సంవత్సరాల వాస్తవం ఏమిటంటే 'అన్యాయ్ కాల్' అని పేర్కొన్నారు. 'అమృత్‌కాల్' గురించి గొప్ప గా చెప్పుకుంటుండగా 'అన్యాయ్ కాల్' గురించిన ప్రస్తావనే లేదని ఆయన అన్నారు. మణిపూర్ మాజీ ముఖ్యమంత్రి ఓక్రమ్ ఇబోబీ సింగ్, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కీషమ్ మేఘచంద్ర సింగ్, సిడబ్లుసి సభ్యుడు గైఖంగమ్ హాజరైన ఈ గోష్ఠిలో రమేష్ ఈ వ్యాఖ్యలు చేశారు.

## ఖర్గేకే కూటమి పగ్గాలు!

(మొదటి పేజీ తరువాయి)..



హాజరయ్యాయి. జాతీయ స్థాయిలో కూటమిలో ఐక్యతను కాపాడాల్సిన అవసరాన్ని రాష్ట్రస్థాయిలో విభేదాలు కూటమిలో అలజడికి కారణం కానివ్వకూడదని సమావేశంలో పాల్గొన్న పలువురు నేతలు నొక్కి చెప్పారు. కూటమి ఎదుర్కొంటున్న అనేక సవాళ్లలో చైర్‌పర్సన్‌ను ఎన్నుకోవడం ఒక కోణం మాత్రమే. కూటమిలో భాగస్వామ్య పక్షాలన్నిటి మధ్య సీట్ల పంపిణీ అనే చిక్కు సమస్యను అది ఇంకా పరిష్కరించుకోవలసి ఉంది. ఇటీవల జరిగిన మధ్యప్రదేశ్ అసెం బ్లీ ఎన్నికల్లో రాష్ట్ర కాంగ్రెస్ మిత్ర పక్షాలు దేనికీ సీట్లు ఇవ్వడానికి నిరాకరించిన నేపథ్యంలో ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాది పార్టీ కాంగ్రెస్ పార్టీకి పెద్దగా సీట్లు వదిలిపెట్టడానికి సిద్ధంగా లేదు. సమాజ్‌వాది పార్టీకి ఆరు స్థానాలు ఇస్తామన్న హామీని మధ్యప్రదేశ్ పిసిసి అధ్యక్షుడు కమల్‌నాథ్ నిలబెట్టుకోలేదు. తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హిందీ హార్ట్‌ల్యాండ్‌లోని మూడు ప్రధాన రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఘోర పరాజయం పాలయిన తర్వాత కాంగ్రెస్ పార్టీపై విమర్శలు ఎక్కుపెట్టిన అఖిలేశ్ యాదవ్ కమల్‌నాథ్‌ను పిసిసి అధ్యక్ష పదవినుంచి తప్పించాలని బహిరంగంగానే డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. మరో వైపు సీట్ల సర్దుబాటుపై ఆమ్‌ఆద్మీ పార్టీతో కాంగ్రెస్ జరుపుతున్న చర్చలు కూడా వివాదాస్పదంగా మారుతున్నాయి. ఢిల్లీలో నాలుగు స్థానాలు, పంజాబ్‌లో ఎనిమిది సీట్లు కావాలని కాంగ్రెస్ కోరుతుంటే అందుకు ఆప్ ససేమిరా అంటోంది. ఈ రెండు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ఆప్ తనకే అత్యధిక సీట్లు కావాలని కోరుతుండడంతో పాటుగా గోవా, హర్యానా, గుజరాత్‌లలో కూడా పోటీ చేయాలనుకుంటోంది. కాగా శనివారం జరిగిన ఇండియా కూటమి వర్చువల్ సమావేశానికి శివసేన(యుబిటి) అధ్యక్షుడు ఉద్ధవ్ థాక్రే హాజరు కాలేదు. ముందుగా నిర్ణయించిన కార్యక్రమం కారణంగా సమావేశంలో పాల్గొనడం లేదనే విషయాన్ని ఇప్పటికే కూటమికి తెలియజేసినట్లు ఉద్ధవ్ చెప్పారు.